

PRGI: APTEL/25/A2478

# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 328 గురువారం ఆగస్టు 13, 2026 పేజీలు : 8 వెల : 2/-

PRGI: APTEL/25/A2478
క్రై కౌంటర్
webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక


రిపోర్టర్లు కావలెను!


- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జీలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు కావలెను.


సమాజ సేవే మా లక్ష్యం.. రండి! మా తోడుగా నిలవండి!!


సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349






పెదకూరపాడు మండల తెలుగుదేశం
పార్టీ అధ్యక్షులు
ఏటుకూరి బ్రహ్మ
15th
August
Happy
Independence Day
స్వాతంత్ర్యం మనకు
స్వదేశాన్ని ప్రేమించే శక్తి ఇచ్చింది,
సమైక్యంగా ముందుకు సాగితేనే
భారతం మరింత బలంగా మారుతుంది.
పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు
ఏటుకూరి బ్రహయ్య
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



15th
August
Happy
Independence Day
స్వాతంత్ర్యం మనకు
స్వదేశాన్ని ప్రేమించే శక్తి ఇచ్చింది,
సమైక్యంగా ముందుకు సాగితేనే
భారతం మరింత బలంగా మారుతుంది.
హుస్సేనగరం గ్రామపంచాయతీ సెక్రటరీ
సులేమాన్ భాష
పెదకూరపాడు మండలం
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



77th
August
Happy
Independence Day
స్వాతంత్ర్యం మనకు
స్వదేశాన్ని ప్రేమించే శక్తి ఇచ్చింది,
సమైక్యంగా ముందుకు సాగితేనే
భారతం మరింత బలంగా మారుతుంది.
పెదకూరపాడు అమరావతి మండలాల
ఎన్ఆర్ఐఈఎస్ జూనియర్ ఇంజనీర్
రవికుమార్
జై స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



15th
August
Happy
Independence Day
స్వాతంత్ర్యం మనకు
స్వదేశాన్ని ప్రేమించే శక్తి ఇచ్చింది,
సమైక్యంగా ముందుకు సాగితేనే
భారతం మరింత బలంగా మారుతుంది.
పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు
పెదకూరపాడు మాజీ మండల అధ్యక్షులు
అర్తిమల్ల రమేష్
జై స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు


15th
August
Happy
Independence Day
స్వాతంత్ర్యం మనకు
స్వదేశాన్ని ప్రేమించే శక్తి ఇచ్చింది,
సమైక్యంగా ముందుకు సాగితేనే
భారతం మరింత బలంగా మారుతుంది.
పెదకూరపాడు మండలం
ఎంపీడీవో సాయి లీల
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు


15th
August
Happy
Independence Day
స్వాతంత్ర్యం మనకు
స్వదేశాన్ని ప్రేమించే శక్తి ఇచ్చింది,
సమైక్యంగా ముందుకు సాగితేనే
భారతం మరింత బలంగా మారుతుంది.
పెదకూరపాడు అచ్చంపేట మండల విద్యాశాఖ అధికారి
ఏకుల ప్రసాదరావు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు


15th
August
Happy
Independence Day
స్వాతంత్ర్యం మనకు
స్వదేశాన్ని ప్రేమించే శక్తి ఇచ్చింది,
సమైక్యంగా ముందుకు సాగితేనే
భారతం మరింత బలంగా మారుతుంది.
పెదకూరపాడు మండల ఉపాధి హామీ
ఏపీఓ కోటమ్మ
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు


15th
August
Happy
Independence Day
స్వాతంత్ర్యం మనకు
స్వదేశాన్ని ప్రేమించే శక్తి ఇచ్చింది,
సమైక్యంగా ముందుకు సాగితేనే
భారతం మరింత బలంగా మారుతుంది.
పెదకూరపాడు అచ్చంపేట మండల విద్యాశాఖ అధికారి
బెల్లంకొండడీవో పి. సునీత
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు


15th
August
Happy
Independence Day
స్వాతంత్ర్యం మనకు
స్వదేశాన్ని ప్రేమించే శక్తి ఇచ్చింది,
సమైక్యంగా ముందుకు సాగితేనే
భారతం మరింత బలంగా మారుతుంది.
క్రోసూరు ఎంపీడీవో
రాధా రమణ
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



PRGI: APTEL/25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in  ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 02  సంచిక : 328  గురువారం  ఆగస్టు 13, 2026  పేజీలు : 8  వెల : 2/-

PRGI: APTEL/25/A2478
క్రైం కౌంటర్
webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక
రిపోర్టర్లు కావలెను!
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇచ్చార్జీలు
- నియోజక వర్గ ఇచ్చార్జీలు కావలెను.
సమాజ సేవే మా లక్ష్యం.. రండి! మా తోడుగా నిలవండి!!
సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

## ప్రజా ప్రస్థానంలో 'కన్నా' ముద్ర

- ఐదు సార్లు ఎమ్మెల్యే.. పలు శాఖలకు మంత్రిగా సేవలు
- నాలుగు దశాబ్దాలకి పైగా రాజకీయ అనుభవం
- ఎన్నో మలుపులు.. మరెన్నో బాధ్యతలు
- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం
- పెదకూరపాడు నుంచి సత్తెనపల్లి వరకు
- పదవులు మారినా ప్రజలే కేంద్రబిందువు
- 73వ వసంతంలోకి అడుగుపెడుతున్న కన్నా ప్రస్థానం పై "క్రైం కౌంటర్ పత్రిక ప్రత్యేక కథనం

రాజకీయాల్లో గెలుపోటములు సహజం.. పార్టీలు మారడం, రాజకీయ సమీకరణాలు మారడం కూడా సహజమే.. కానీ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ.. దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో తనదైన ముద్ర వేసుకోవడం అంత సులువు కాదు. అలాంటి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి ప్రతీక కన్నా లక్ష్మీనారాయణ..






## విభిన్న బాధ్యతలు.. సత్తెనపల్లి విజయం



కాంగ్రెస్ అనంతరం రాజకీయ పరిణామాల్లో బీజేపీలో చేరి ఆ పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా 2018-2020 బాధ్యతలు నిర్వహించారు. కొన్ని పరిణామాల వలన 2023 ఫిబ్రవరిలో తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీకి బలమైన నాయకుడిగా నిలి చారు. 2024 శాసనసభ ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గం నుండి విజయం సాధించి ప్రజలతో మమేకమవుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

*క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్*

గుంటూరులో 1954 ఆగస్టు 13న జన్మించిన కన్నా.. విద్యాభ్యాసం అనంతరం ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు.. 1989లో తొలిసారి శాసనసభకు ఎన్నికై.. అప్పటి నుంచి రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.. ?ఏ రాజకీయ నేపథ్యం లేకపోయినా కేవలం ప్రజలపై ఉన్న ప్రేమ, సమాజానికి ఏదో ఒకటి చేయాలనే తపనే ఆయనను ఈ స్థాయికి చేర్చాయి.. సాధారణ రాజకీయ ప్రయాణంగా మొదలై నేడు లక్షలమంది అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన కన్నా ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.. సుదీర్ఘకాలంగా ప్రజలకు సేవలు అందిస్తున్న సీనియర్ నేత, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ 72వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కన్నా పై " క్రైం కౌంటర్ పత్రిక " ప్రత్యేక కథనం..

## విద్యార్థి దశ నుంచే ప్రజాపోరాటం



గుంటూరు జిల్లా నగరం పాలెంలో జన్మించిన కన్నా లక్ష్మీనారాయణ, విద్యార్థి దశలో వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుడిగా రాణించారు. చదువుకునే రోజుల్లోనే నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ద్వారా విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని గుంటూరు జిల్లా స్థాయి విద్యార్థి నేతగా ఎదిగారు. గుంటూరు సిటీ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించి నియోజకవర్గాల్లో తనదైన పట్టు సాధించారు.

## 'పెదకూరపాడు' నుండి తిరుగులేని ప్రయాణం



**1989లో తొలిసారిగా పెదకూరపాడు శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కన్నా. ఆ నియోజకవర్గం నుండి వరుసగా 4 సార్లు 1989, 1994, 1999, 2004 విజయదుందుభి మోగించారు. 2009 ఎన్నికలలో గుంటూరు వెస్ట్ నియోజకవర్గం నుంచి గెలిచి 5వ సారి ఎమ్మెల్యేగా శాసనసభలో అడుగుపెట్టారు.**

## మంత్రిగా కీలక శాఖల నిర్వహణ



కన్నా లక్ష్మీనారాయణ పలువురు ముఖ్యమంత్రుల హయాంలో కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహించి సమర్థవంతమైన పాలనాదక్షతను చాటుకున్నారు. క్రీడలు, సహకార, కార్మిక శాఖ మంత్రిగా కోట్ల ఁ నేదురుమల్లి కేబినెట్ లో సేవలందించారు. అలాగే రవాణా, భారీ పరిశ్రమలు, కామర్స్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ శాఖల మంత్రిగా వై.యస్. రాజశేఖరరెడ్డి కేబినెట్ లో పనిచేశారు. తరువాత గృహనిర్మాణ, వ్యవసాయ శాఖ మంత్రిగా రోశయ్య ఁ కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్ లో కీలక బాధ్యతలు నిర్వహించి రైతు సంక్షేమానికి పలు పథకాలు అమలు చేశారు.

## అనుభవమే ఆయుధంగా



ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు రాజకీయ అనుభవం నాలుగు దశాబ్దాలను దాటింది. విద్యార్థి రాజకీయాల నుంచి ప్రారంభమైన ప్రస్థానం.. యువజన కాంగ్రెస్ నాయకత్వం.. ఎమ్మెల్యే పదవి.. వరుస విజయాలు.. మంత్రిపదవులు.. జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యత.. పార్టీ మార్పులు.. చివరకు సత్తెనపల్లి ఎమ్మెల్యేగా ప్రస్తుత బాధ్యతలు.. ఇలా ఎన్నో మలుపులతో సాగింది. కాలం మారినా.. రాజకీయ వేదికలు మారినా.. రాజకీయాల్లో కన్నా లక్ష్మీనారాయణ పేరు మాత్రం చెరగని ముద్ర వేసుకుంది.

## ప్రజాదరణ పొందిన నేత.. 73వ వసంతంలో

"గల్లీ లీడర్ నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన కన్నా లక్ష్మీనారాయణ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నేతగా గుర్తింపు పొందారు." రాష్ట్ర రాజకీయాల్లో దశాబ్దాలుగా క్యాడర్‌ను కాపాడుకుంటూ, వారి వెన్నంటే ఉండే ప్రజా నాయకుడిగా పేరుగాంచారు. 6 సార్లు ఎమ్మెల్యేగా, పదేళ్లకు పైగా వివిధ శాఖల మంత్రిగా సుదీర్ఘ పాలనా అనుభవంను ఆయన కలిగి ఉన్నారు. 73వ ఏట అడుగుపెడుతున్న మాజీ మంత్రి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, ప్రస్తుత సత్తెనపల్లి సీనియర్ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కు ఆ భగవంతుడు నిత్యం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, నిండైన సంతోషం కలగాలని " **క్రైం కౌంటర్ ఎడిటర్ ఇన్ చీఫ్ కె.వర ప్రసాద్ " అండ్ టీం** మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతుంది.



## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ.. కీలక నిర్ణయం తీసుకున్న టీటీడీ

- తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ
- సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం
- నేడు ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీని నిలిపివేసిన టీటీడీ
- మంగళవారం హుండీ ఆదాయం రూ. 4.46 కోట్లు



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపలి వరకు విస్తరించాయి. పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం దర్శనానికి సంబంధించి బుధవారం జారీ చేయాల్సిన సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల జారీని నిలిపివేసింది. ప్రస్తుతం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు వెల్లడించారు. భక్తులు ఈ మార్పును గమనించి, తిరుపతిలోని విష్ణు నివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలోని కౌంటర్ల వద్దకు రావొద్దని సూచించారు. టోకెన్ల కోసం వేచి చూడకుండా నేరుగా తిరుమలకు చేరుకుని సర్వదర్శనం క్యూలైన్లలోకి ప్రవేశించాలని కోరారు. అయితే, శుక్రవారం దర్శనం కోసం గురువారం యథావిధిగా టోకెన్ల జారీ ఉంటుందని స్పష్టం చేశారు. మంగళవారం రోజున మొత్తం 78,956 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 31,014 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ద్వారా రూ. 4.46 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి.

## ఏపీలో మూడవ ఫ్రంట్.... ఏబీ ప్లాన్ ఏంటి ?



ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు ఇంకా మూడేళ్ళ దాకా సమయం ఉంది. కానీ ఏపీలో రాజకీయ వేడి చూస్తే వేసవిని తలపిస్తోంది. ఆ మాటకు వస్తే 2024 ఎన్నికలు జరిగిన తరువాత నుంచి కూడా ఎన్నికల వేడి అలాగే ఉంది కానీ ఎక్కడా తగ్గలేదు. అధికార కూటమి విపక్ష వైసీపీ ఢీ అంటే ఢీ కొడుతూ చేస్తున్న రాజకీయం మూలంగానే నిరంతరం రాజకీయం దూకుడుగానే సాగుతోంది. ఈ నేపథ్యంలో కొంత మంది ప్రముఖులు కూడా రాజకీయ ఆసక్తితో ముందుకు వస్తున్నారు. వారిలో మాజీ పోలీసు అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఒకరు. ఆయన గత కొంతకాలంగా ఏపీలో రాజకీయ ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. అంతే కాదు ఏపీ రాజకీయాల మీద ఆయన డిబేట్లు పెడుతున్నారు. తనదైన శైలిలో విశ్లేషణలు చేస్తున్నారు. ఇక చూస్తే తాజాగా ఆయన ఒక సంచలన ప్రకటన చేసారు.

తాజాగా ఏబీ వెంకటేశ్వరారావు వామపక్షాలు ప్రజా సంఘాలు మేధావులతో కూడిన ఒక రౌండ్ టేబుల్ సమావేశానికి అటెండ్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఏపీలో కొత్త ఫ్రంట్ గురించి చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. ఏపీ రాజకీయాల్లో కొత్త ఫ్రంట్ అవసరం ఉందని ఆయన అన్నారు. అధికార కూటమి విపక్ష వైసీపీ రెండూ ఒక్కటే అని ఏబీవీ వ్యాఖ్యానించడం విశేషం. ఈ రెండు పార్టీలకు వ్యతిరేకంగా మూడో ఫ్రంట్ రావాల్సిన అవసరం ఉంది అని అన్నారు. అంతే కాదు తమదే సెకండ్ ఫ్రంట్ అవుతుందని కూడా ధీమాగా చెప్పారు.

అంతే కాదు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు ఏపీ రాజకీయాల్లో ఒక కొత్త వేదిక లేదా ఫ్రంట్‌ను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు అని అంటున్నారు. అది ఎలా అన్నదే ఇపుడు చర్చగా ఉంది. ఆయన ఇతర పార్టీల్లోని అసంతృప్తులు, మేధావులు, సామాజిక కార్యకర్తలను కలుపుకుని ఒక ప్రత్యామ్నాయ వేదికను తెస్తానని ఇటీవల పేర్కొంటున్నారు. అయితే ఏబీ వెంకటేశ్వరరావు ఫ్రంట్ ముఖ్య ఉద్దేశాలు ఏమిటి ఎలా ఉంటాయన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. అయితే దీని మీద కూడా సూత్రప్రాయంగా తెలుస్తున్న సమాచారం ఏమిటి అంటే రాష్ట్రంలో మేధావులు, సామాజిక ఉద్యమకారులు నిపుణులతో కూడిన ఒక నూతన ప్రజా వేదికను ఏర్పాటు చేయడం అన్నదే ఆయన ఉద్దేశ్యం గా కనిపిస్తోంది అని అంటున్నారు.

**నూతన భావజాలంతో**

అలాగే కుల మతాలకు అతీతంగా సెక్యులర్ భావజాలంతో ఈ వేదిక పనిచేస్తుందని అంటున్నారు. ఇక రాజకీయాల్లో నైతికతను తీసుకురావడం వివిధ సమస్యల మీద అవస్థలు పడుతున్న వారికి పేదలకు, బాధితులకు అండగా నిలవడం ఫ్రంట్ ప్రధాన లక్ష్యంగా చెబుతున్నారు. అంతేఅ కాదు ప్రస్తుత కూటమి ప్రభుత్వాన్నే కాదు గతంలో అధికారంలో ఉన్న వైఎస్ జగన్ పాలనలోని వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో గళం విప్పడం కూడా ఈ ఫ్రంట్ ఆలోచనలుగా చెబుతున్నారు. ఏపీలో కొత్త రాజకీయం అవసరం అని కూడా పదే పదే ఏబీ చెబుతున్నారు. ఏపీలో మత భావజాలం మెల్లగా విస్తరిస్తోంది అని దానిని అదుపు చేయాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయని తాజా సమావేశంలో ఏబీవీ చెప్పుకొచ్చారు. భావ స్వేచ్ఛకు అలాగే ప్రజాస్వామిక విలువలకు పట్టం కట్టే విధంగా రాజకీయం ఉండాలని ఆయన అంటున్నారు. మరి వివిధ పార్టీలతో ఏబీవీ ఏర్పాటు చేసే ఫ్రంట్ ఏపీ రాజకీయాల దశ దిశను మారుస్తుందా అన్నది చూడాల్సి ఉంది.

## రికార్డుల దిశగా చార్‌ధామ్ యాత్ర.. 47 లక్షలు దాటిన యాత్రికుల సంఖ్య

- చార్‌ధామ్ యాత్రకు రికార్డు స్థాయిలో తరలివస్తున్న భక్తులు
- ప్రతికూల వాతావరణంలోనూ భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత
- విపత్తు నిర్వహణ విభాగం అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశం
- అన్ని క్షేత్రాల్లోకి బద్రీనాథ్‌కు అత్యధికంగా పోటెత్తిన భక్తులు



ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తుతున్నారు. వర్షాకాలం కారణంగా సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, యాత్రికుల సంఖ్య రికార్డు స్థాయిలో నమోదవుతోంది. ఈ యాత్రా సీజన్ ప్రారంభమైన 114 రోజుల్లోనే మొత్తం 47,02,703 మంది భక్తులు పవిత్ర పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 4,68,556 అధికం కావడం విశేషం. ఈ ఏడాది యాత్ర సరికొత్త రికార్డును నెలకొల్పే దిశగా సాగుతోంది. భక్తుల భద్రతే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ యాత్ర సజావుగా సాగేలా అన్ని సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తక్షణమే సహాయక చర్యలు చేపట్టేందుకు విపత్తు నిర్వహణ బృందాలు 24 గంటలూ సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర విపత్తు నియంత్రణ గది నుంచి ఆయన స్వయంగా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. వాతావరణం అనుకూలించనప్పుడు ప్రభుత్వం యాత్రికుల కదలికలను నియంత్రిస్తూ, యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తోంది. సోమవారం వాతావరణం అనుకూలించకపోయినా 15,376 మంది భక్తులు చార్‌ధామ్‌ను సందర్శించారు. ఈ యాత్రలో భాగంగా బద్రీనాథ్ క్షేత్రానికి అత్యధికంగా 16,12,112 మంది భక్తులు తరలివచ్చారు. ఆ తర్వాత కేదార్‌నాథ్‌ను 14,50,116 మంది, గంగోత్రిని 7,37,629 మంది, యమునోత్రిని 6,62,347 మంది దర్శించుకున్నారు. వీరే కాకుండా, హేమకుండ్ సాహిబ్‌ను 2,40,499 మంది భక్తులు సందర్శించారు. గతేడాదితో పోలిస్తే ఒక్క బద్రీనాథ్‌లోనే 3.5 లక్షల మందికి పైగా అదనపు యాత్రికులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. గంగోత్రి, యమునోత్రి ఆలయాల ద్వారాలను ఏప్రిల్ 19న తెరవడంతో ఈ ఏడాది చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైంది. ఏప్రిల్ 23న బద్రీనాథ్ ఆలయాన్ని తెరిచారు. హిందూ మతంలో అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలైన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను కలిపి ఛోటా చార్‌ధామ్‌గా పిలుస్తారు. 8వ శతాబ్దంలో ఆది శంకరాచార్యులు దేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఐక్యతను బలోపేతం చేసేందుకు ఈ యాత్రా సంప్రదాయాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు.


## సంతకం చేసి వెళ్తే కుదరదు.. అసెంబ్లీ హాజరుపై స్పీకర్ అయ్యన్న కీలక ప్రకటన

- అసెంబ్లీలో ఎమ్మెల్యేల సీట్ల వద్ద కెమెరాలు ఏర్పాటు చేస్తామన్న స్పీకర్
- సీటులో కూర్చుంటేనే సభ్యుల హాజరుగా గుర్తింపు అని వెల్లడి
- సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదన్న స్పీకర్
- ఈ నెల 17న అసెంబ్లీ నిర్వహణపై అఖిలపక్ష సమావేశం



ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుల హాజరుపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. సభకు హాజరుకాకుండా, కేవలం రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళ్తున్న ఎమ్మెల్యేలను నియంత్రించేందుకు ప్రతి సభ్యుడి సీటు వద్ద కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇకపై ఎమ్మెల్యేలు తమకు కేటాయించిన స్థానాల్లో కూర్చుంటేనే సభకు హాజరైనట్లుగా పరిగణిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కాకినాడ జిల్లా తుని రైల్వే స్టేషన్‌లో అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, పరిష్కారం కనుగొంటారనే నమ్మకంతో ఎమ్మెల్యేలను ఎన్నుకుంటారని ఆయన పేర్కొన్నారు. అయితే, కొందరు సభ్యులు సభకు హాజరుకాకుండానే జీతభత్యాలు తీసుకోవడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. సభ్యుల హాజరు విషయంలో పారదర్శకత కోసమే ఈ నూతన విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇదే సందర్భంగా పలు ఇతర అంశాలపై ఆయన స్పందించారు. డీఎస్సీ అంశాన్ని అనవసరంగా వివాదాస్పదం చేయవద్దని సూచించారు. క్రీడా కోటా నియామకాలపై వాస్తవాలు తెలుసుకోవాలంటే తొలుత రికార్డులను పరిశీలించాలని, ఆ తర్వాతే మాట్లాడాలని హితవు పలికారు. రానున్న శాసనసభ సమావేశాల నిర్వహణపై చర్చించేందుకు ఈ నెల 17న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.

## ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక...ఛాన్స్ కోసం ఇండియా కూటమి ?



దేశంలో రాజకీయం మెల్లగా మారుతోంది. అది తాజాగా వివిధ రాష్ట్రాలలో జరిగిన ఉప ఎన్నికల ఫలితాల ద్వారా తేటతెల్లం అయింది. బీహార్ లో బీజేపీ కంచుకోట అసెంబ్లీ సీటు బకింపూర్ లో కాషాయం పార్టీ ఓటమి పాలు అయింది. గుజరాత్ లో గెలిచినా మెజారిటీ తగ్గింది. మధ్య ప్రదేశ్ లో బీజేపీ ఉప ఎన్నికల్లో ఓడింది. ఇక్కడ మధ్యప్రదేశ్‌లోని దతియా అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఘన్‌శ్యామ్ సింగ్ చేతిలో బీజేపీ అభ్యర్థి అశుతోష్ తివారీ ఓడిపోయారు. ఇలా చూస్తే కనుక బీజేపీ నాయకత్వంలో ఎన్డీయే పట్ల మెల్లగా మోజు సడలిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయని అంటున్నారు. అయితే అదే సమయంలో ఇండియా కూటమి పుంజుకోవడానికి తగిన వాతావరణం ఉండాల్సిన అవసరం ఉంది అని అంటున్నారు.


ఇండియా కూటమిలో అనేక పార్టీలు ఉన్నాయి. అయితే అందులో చాలా పార్టీల నేతలకు ప్రధాని పీఠం మీద ఆశలు ఉన్నాయని అంటున్నారు. అయితే ఆప్ అధినేత కేజ్రీవాల్ ఓటమి చెందడం, పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జి పదవి కోల్పోవడంతో భారీ పోటీ అయితే తగ్గిందని అంటున్నారు. అయినా సరే ఇప్పటికీ ప్రధాని అభ్యర్థి విషయంలో ఏకాభిప్రాయం ఇండియా కూటమిలో రావడం లేదని అంటున్నారు. కాంగ్రెస్ పెద్ద పార్టీగా పెద్దన్నగా ఉన్నా కూడా రాహుల్ గాంధీ ప్రధాని అభ్యర్థిత్వం మీద అయితే భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని అంటున్నారు. రాహుల్ గాంధీ ఏకపక్ష విధానాలు అనుసరిస్తారు అని కూటమి పార్టీలలో కొంత చర్చ ఉంది అని అంటున్నారు.

**ఆ పార్టీల గుర్రుతో :** ఇక ఇటీవల జరిగిన తమిళనాడు కేరళ అసెంబ్లీ ఎన్నికలలో మిత్ర పక్షాలు అయిన డీఎంకే సీపీఎంలను రాహుల్ గాంధీ తన రాజకీయంతో దూరం చేసుకున్నారని అంటున్నారు. కేరళలో గెలుపు కోసం మాజీ సీఎం పినరయి విజయన్ మీద రాహుల్ నేరుగా చేసిన విమర్శలతో వామపక్షాలు నొచ్చుకున్నాయి. అలాగే తమిళనాడులో దశాబ్దాల డీఎంకే స్నేహాన్ని పక్కన పెట్టి విజయ్ పార్టీని తలకెత్తుకోవడం పట్ల ద్రవిడ పార్టీ మండుతోంది. రాజకీయ వ్యూహాలు అమలు చేసినపుడు మిత్రులు నొచ్చుకోకుండా చేయాలని రాహుల్ గాంధీ దూకుడుతో చేస్తున్న రాజకీయం వల్లనే ఆయన పట్ల మిత్రులు గుర్రుగా ఉన్నారని అంటున్నారు. దాంతో పాటుగా యూపీలో ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా ఇండియా కూటమిలో ఇపుడు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఆయన నిర్ణయం కూడా కీలకం కానుంది అని అంటున్నారు.

**ప్రియాంకను ముందు పెట్టి :** అదే సమయంలో ప్రియాంకా గాంధీ పట్ల ఇండియా కూటమితో పాటు కాంగ్రెస్ లోనూ సానుకూలత వ్యక్తం అవుతోంది అని అంటున్నారు. పార్లమెంట్ లో ఆమె చేసే ప్రసంగాలు కూడా అర్థవంతంగా ఉంటున్నాయని ప్రత్యర్థులతో ఆమె వ్యవహరించే తీరు ఎంతో వివేచనతో ఉంటుందని అంటున్నారు. దాంతో పాటు సెంటిమెంట్ అస్త్రంగా ఆమెను ముందు పెడితే ఇందిరా గాంధీ మనవరాలుగా మహిళా నేతగా ఆమె దూసుకుని పోతారని అంటున్నారు. మోడీ వర్సెస్ రాహుల్ కంటే మోడీ వర్సెస్ ప్రియాంకా గాంధీ అంటే ఇండియా కూటమి సూపర్ హిట్ అయ్యే అవకాశాలు హెచ్చుగా ఉన్నాయని అంటున్నారు. అంతే కాకుండా ఆమె అభ్యర్థిత్వం పట్ల ఇండియా కూటమిలో సర్వామోదం లభిస్తుందని డీఎంకే లాంటి పార్టీలు కానీ ఎస్పీ అధినేత అఖిలేష్ లాంటి వారు కానీ ఓకే అంటారని చెబుతున్నారు.

**చావో రేవోగానే :** ఈసారి ఎన్నికలు కాంగ్రెస్ కి చావో రేవో అన్నట్లుగానే ఉంటాయని అంటున్నారు. వరసగా మూడు సార్లు ఓడిన కాంగ్రెస్ ఈసారి ఓడితే ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు. అందువల్ల అలాంటి పరిస్థితి రానీయకుండా ఏమైనా చేసి గెలుపే పరమావధిగా ముందుకు సాగాలని కాంగ్రెస్ చూస్తోంది. దాంతో ప్రియాంక అభ్యర్థిత్వం ప్రధాని పదవికి కచ్చితంగా ముందుకు తెస్తారని అంటున్నారు. అదే జరిగితే మాత్రం ఎన్డీయేకు గట్టి పోటీ తప్పదని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## ఎర్రకోటపై నవభారత స్వప్నం.. గుండెచప్పుడుగా మారిన 'జెన్ జీ' ఉత్సాహం..



భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ.. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట మరొక చారిత్రాత్మక ఘట్టానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం ఒక నియమబద్ధమైన జాతీయ పండుగ మాత్రమే కాదు.. కోట్ల మంది భారతీయుల ఆశలు, ఆకాంక్షలు, అమరవీరుల త్యాగాలను తలచుకునే అత్యంత పవిత్రమైన సమయం. ఈసారి ఎర్రకోట ప్రాంగణం ఒక సరికొత్త వెలుగుతో ఉద్వేగభరితమైన ఉత్సాహంతో నిండబోతోంది. దేశ భవిష్యత్తును నిర్మించే యువతరం.. మన 'జెన్ జీ' ఈ వేడుకల్లో అగ్రతాంబూలం అందుకోబోతుండటం ప్రతి భారతీయుడి గుండెల్లో ఎంతో గర్వాన్ని, భావోద్వేగాన్ని నింపుతోంది. దేశంలో సంచలనం ప్రధాని సరసన నవతరం మేధావులు.. భవిష్యత్తుకు ముందడుగు.. దేశ నిర్మాణం అంటే కేవలం భవనాలు, రోడ్లు నిర్మించడం కాదు.. యువత ఆలోచనలకు ఆశయం తోడు చేసి, వారికి ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వడం. ఈ మౌలిక సూత్రాన్ని నిరూపిస్తూ ఈసారి 19 మంది యువ మేధావులకు ఎర్రకోట ప్రధాన వేదికపై ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అతి సమీపంలో ప్రత్యేక స్థానాలను కేటాయించారు. ఒకప్పుడు కేవలం ప్రేక్షకులుగా మిగిలిపోయిన యువతను.. ఈ రోజు రాజ్యాంగ పీఠం చెంత ఆసీనులను చేయడం అంటే వారి మేధస్సుకు, కష్టానికి దేశం ఇస్తున్న అరుదైన గౌరవం. "మేమున్నాం.. ఈ దేశ భవిష్యత్తును సరికొత్తగా మలుస్తాం" అని చాటిచెబుతున్న ప్రతి యువకుడి ఆశయాలకు ఇది ఒక తీపి గురుతు. నేలను నమ్ముకున్న రైతన్నకు సలాం.. జ్ఞాన్ పథ్‌లో 'వందేమాతరం' నాదం ఈ వేడుకల్లో మరొక అద్భుతమైన మనసును తాకే ఘట్టం.. దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు ప్రత్యేక ఆహ్వానం అందడం. చెమటోడ్చి దేశ కడుపు నింపే రైతును గౌరవించినప్పుడే స్వాతంత్ర్యానికి పరిపూర్ణమైన అర్థం వస్తుంది. యువతతో పాటు రైతన్నల సమక్షం ఈ వేడుకలకు ఒక ఆత్మీయమైన, పవిత్రమైన స్పర్శను అందించనుంది. మరోవైపు ఎర్రకోటకు ప్రధాన మార్గమైన జ్ఞాన్ పథ్ వద్ద సుమారు 2,500 మంది ఎన్సీసీ క్యాడెట్లు, వైస్ కార్ప్స్ వాలంటీర్లు కలిసి 'వందేమాతరం' రూపాన్ని ప్రతిబింబించేలా నిర్వహించనున్న ప్రదర్శన ప్రతి ఒక్కరి రక్తాన్ని ఉడికించేలా సిద్ధమవుతోంది. నలుమూలల నుండి వచ్చిన యువతీ యువకులు ఒకే శ్వాసగా మారి 'వందేమాతరం' అని నినదిస్తుంటే ఆ భక్తి శబ్దం ఎర్రకోట గోడలను తాకి భరతమాత మురిసిపోయేలా చేస్తుందనడంలో సందేహం లేదు.

## ప్రకాశ్ రాజ్ ఓటు తొలగింపుపై ఈసీ క్లారిటీ

- బెంగళూరులోని ఓటరు జాబితా నుంచి ప్రకాశ్ రాజ్ ఓటు తొలగింపు
- నాలుగేళ్ల క్రితమే ఆ చిరునామా నుంచి ప్రకాశ్ రాజ్ వెళ్లిపోయారన్న ఈసీ
- తాను వేరే చోట నివసిస్తున్నట్లు ఆయన స్వయంగా అంగీకరించారని వెల్లడి



బెంగళూరు ఓటర్ల జాబితా నుంచి తన పేరును తొలగించడంపై విమర్శలు గుప్పించిన ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్‌కు ఎన్నికల కమిషన్ (ఈసీ) గట్టి కౌంటర్ ఇచ్చింది. ఆయన ఓటును తాము ఏకపక్షంగా తొలగించలేదని, అసలు నిబంధనల ప్రకారమే ఈ చర్య తీసుకున్నామని స్పష్టం చేసింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) సర్వేలో భాగంగా అధికారులు పరిశీలనకు వెళ్లినప్పుడు, ప్రకాశ్ రాజ్ నాలుగేళ్ల క్రితమే తన నమోదిత చిరునామా నుంచి వేరే ప్రాంతానికి మారినట్లు వెల్లడైందని ఈసీ తెలిపింది. తాను వేరే చోట నివసిస్తున్న విషయాన్ని ప్రకాశ్ రాజ్ స్వయంగా అంగీకరించారని, కొత్త చిరునామా ఆధారంగా ఓటును పునరుద్ధరించుకోవడానికి ఫారమ్ 6 దాఖలు చేసుకోవచ్చని స్పష్టతనిచ్చింది. కాగా, బెంగళూరులోని తన సొంత నియోజకవర్గం ఓటర్ల జాబితా నుంచి పేరు మాయమవ్వడంపై ప్రకాశ్ రాజ్ అంతకుముందు సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా స్పందించారు. తాను పుట్టి పెరిగిన ఊర్లోనే తన ఓటును తొలగించడం శోచనీయమని, ఇది ఒక పెద్ద జోక్ అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. తన ఒక్కడిదే కాకుండా ఏకంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి గాల్లోకి లేపేశారని ఆరోపిస్తూ ఒక వీడియో విడుదల చేశారు. ఏది ఏమైనా న్యాయపోరాటం చేసి లేదా దరఖాస్తు చేసుకుని తన ఓటును మళ్లీ సాధించుకుంటానని ఆయన తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే ఈసీ ఈ అంశానికి సంబంధించి వివరణ ఇచ్చింది.

## అమెరికాలో అదానీపై కేసు కొట్టివేత.. మోదీపై రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు

- వెనక చాలా పెద్ద కథ ఉందన్న రాహుల్ గాంధీ వ్యాఖ్య
- మోదీ భారత ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ
- అందుకు దేశం భారీ మూల్యం చెల్లిస్తోందని విమర్శలు
- ఓ ప్రాజెక్ట్ దక్కించుకునేందుకు అధికారులకు అదానీ లంచం ఇచ్చారన్నది కేసులో ప్రధాన ఆరోపణ



అమెరికాలో అదానీకి సంబంధించిన కేసు కొట్టివేతపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఈ పరిణామంపై ప్రధాని నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకుని ఘాటు విమర్శలు చేశారు. అమెరికా కోర్టు నిర్ణయం వెనక మరింత కథ ఉందని వ్యాఖ్యానించారు. అమెరికాలో అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా ఇతరులపై నమోదైన దాదాపు రెండేళ్ల నాటి క్రిమినల్ కేసును న్యూయార్క్‌లోని ఫెడరల్ న్యాయమూర్తి సోమవారం కొట్టివేశారు. ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని అమెరికా న్యాయశాఖ కోర్టును కోరింది. ఈ నేపథ్యంలో కేసు కొట్టివేత వార్త స్క్రీన్‌షాట్‌ను రాహుల్ తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేస్తూ మోదీపై విమర్శలు చేశారు. "పైకి కనిపిస్తున్నదానికంటే ఈ వ్యవహారం వెనుక ఇంకా చాలా ఉంది. ఒత్తిడికి లోనైన ప్రధాని భారత ప్రయోజనాలను తాకట్టు పెట్టాల్సి వచ్చింది. అందుకు దేశం భారీ మూల్యం చెల్లిస్తోంది" అని రాసుకొచ్చారు. ఈ కేసులో భారత్‌లోని ప్రభుత్వ అధికారులకు లంచం ఇచ్చేందుకు కుట్ర చేశారన్నది ప్రధాన ఆరోపణ. సౌర విద్యుత్ ప్రాజెక్టు కాంట్రాక్టు దక్కించుకునేందుకు ఈ ప్రయత్నం జరిగిందని 2024 నవంబరులో అమెరికా అధికారులు అభియోగాలు నమోదు చేశారు. అయితే అదానీ గ్రూప్ ఈ ఆరోపణలను అప్పట్లోనే ఖండించింది. తమ సంస్థలు, అధికారులు చట్టాలకు అనుగుణంగానే వ్యవహరించారని స్పష్టం చేసింది. కేసును కొట్టివేయాలన్న న్యాయశాఖ నిర్ణయంపై న్యాయమూర్తి నికోలస్ గరాఫిస్ గతంలో ప్రశ్నలు లేవనెత్తారు. నిర్ణయానికి మరిన్ని వివరణలు ఇవ్వాలని కోరారు. నిందితులు అమెరికా పౌరులు కాదని, వారు ఎప్పుడూ అమెరికా కోర్టుకు హాజరు కాలేదని న్యాయశాఖ పేర్కొంది.

## విశాఖ పంచధారల మైనింగ్‌పై ఢిల్లీలో వైసీపీ నేతల ఫిర్యాదు



విశాఖపట్నం జిల్లా పంచధారల సమీపంలో సాగుతున్న గ్రావెల్ అక్రమ మైనింగ్‌ను తక్షణమే నిలిపివేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ తవ్వకాల వల్ల చారిత్రక వారసత్వ కట్టడాలు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని వైసీపీ ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది. పంచధారల వద్ద నిర్వహిస్తున్న మైనింగ్ కార్యకలాపాలు రెండు కీలకమైన వారసత్వ ప్రదేశాలకు ముప్పుగా పరిణమించాయని వైసీపీ నేతలు ఈ సందర్భంగా వివరించారు. పురావస్తు శాఖ పరిధిలోని ఒకటో శతాబ్దానికి చెందిన శాతవాహనుల కాలం నాటి 'ధనదిబ్బలు' బౌద్ధ క్షేత్రంతో పాటు, 10వ శతాబ్దంలో నిర్మించిన పురాతన శ్రీ ధర్మలింగేశ్వర స్వామి ఆలయానికి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. పరిమితికి మించి సాగుతున్న తవ్వకాలు, భారీ పేలుళ్ల కారణంగా ఈ కట్టడాల పవిత్రతకు భంగం కలగడమే కాకుండా, పంచధారల కొండ భౌగోళిక స్థిరత్వం దెబ్బతింటోందని పేర్కొన్నారు. దీనివల్ల స్థానిక భూగర్భ జలాలు, డ్రైనేజీ వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో, సదరు మైనింగ్ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. మైనింగ్ సరిహద్దులు, లోతు, తవ్వకాల పరిమాణం వంటి అంశాల్లో చట్టబద్ధతను సమీక్షించేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణ అయితే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన వారిలో వైసీపీ ఎంపీలు గొల్ల బాబూరావు, మేడా రఘునాథ రెడ్డి, గుమ్మ తనుజా రాణి, మద్దిల గురుమూర్తితో పాటు మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పార్టీ నేత కరణం ధర్మశ్రీ ఉన్నారు.

# అమ్మవారి సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి..

- జస్టిస్ తుహిన్ కుమార్ దంపతులకు ఘన స్వాగతం
- వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దర్శనం
- ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన దంపతులు



**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకున్నారు. సతీమణితో కలిసి ఆలయానికి విచ్చేసిన జస్టిస్ తుహిన్ కుమార్ దంపతులకు ఆలయ మర్యాదల ప్రకారం అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా, వైదిక కమిటీ సభ్యుడు శంకర శాండిల్య ఆలయ అర్చకులు అమ్మవారి ప్రసాదాలను, చిత్రపటం అందించారు.

# జూనియర్ డాక్టర్ల శాంతియుత నిరసన..

- స్టైఫండ్ పెంచాలని డిమాండ్ ..
- అత్యవసర సేవలు కొనసాగింపు




**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్లు బుధవారం శాంతియుత నిరసన చేపట్టారు. ఆసుపత్రి ఆవరణలో తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన వ్యక్తం చేశారు. జూనియర్ డాక్టర్లకు అందుతున్న స్టైఫండ్‌ను తక్షణమే పెంచాలని వారు డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ డాక్టర్లకు అందుతున్న స్టైఫండ్ చాలా తక్కువగా ఉందని తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా స్టైఫండ్‌ను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ నిరసన కారణంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను కొనసాగిస్తున్నామని జూనియర్ డాక్టర్లు తెలిపారు. అత్యవసర సేవలతో పాటు అన్ని వైద్య సేవలను యథావిధిగా అందిస్తున్నామని స్పష్టం చేశారు. జూనియర్ డాక్టర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి స్టైఫండ్ పెంపుపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జూనియర్ డాక్టర్ల మచిలీపట్నం అధ్యక్షుడు డాక్టర్ కే. శివబ్రహ్మం, ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్. అనిల్ కుమార్, డాక్టర్ ఎం. కోమల్ ఫణిర్మయి, కార్యదర్శి డాక్టర్ దివాకర్ రెడ్డి, ఉప కార్యదర్శి టి. రామకృష్ణ, ఎ. సంతోషిని తదితర జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

## రాష్ట్రస్థాయి వేడుకలకు దీటుగా ఏర్పాట్లు: కలెక్టర్ లక్ష్మీశ



**ఆగష్టు 12, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎన్టీఆర్ జిల్లాలో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాష్ట్రస్థాయి వేడుకలకు దీటుగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో జరుగనున్న వేడుకలకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైన్‌ప్రూఫ్ టెంట్లు, తాగునీరు, సిట్టింగ్ ఏర్పాట్లు, వైద్య శిబిరం, నిరంతర విద్యుత్ సరఫరా, అదనపు జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సుమారు 4 వేల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్తు, సీసీ కెమెరాలు, కేడింగ్, ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు,

# వైభవపేతంగా ఆషాడసారె ఉత్సవాలు..

- తరలివస్తున్న భక్తులు..
- 36,246 మంది భక్తుల దర్శనం..
- రూ.1.68 లక్షల విరాళాల ఆదాయం
- 57,279 ప్రసాదాల పంపిణీ..
- 7,815 మందికి అన్నప్రసాదం
- ఇంద్రకీలాద్రిపై వరుణ యాగం..
- 14 నుంచి 16 వరకు త్రయాహ్నిక వైదిక కార్యక్రమాలు..
- 16న కృష్ణాజలాలతో ఘటాభిషేకం
- సకాల వర్షాలు.. పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు



**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. శ్రీ కనకదుర్గమ్మవారిని 36,246 మంది భక్తులు దర్శించుకున్నారు. దర్శనం టికెట్లు 5,853 జారీ కాగా, 57,279 ప్రసాద యూనిట్లు పంపిణీ చేశారు. విరాళాల ద్వారా రూ.1,68,908 ఆదాయం సమకూరింది. 269 సేవలు, 722 తలనీలాల సమర్పణలు జరిగాయి. అన్నదాన ప్రసాదాన్ని 7,815 మంది భక్తులు స్వీకరించారు. వర్షాభిష్టం కోసం వరుణ యాగం..

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తొలగి సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, నదులు, చెరువులు, జలాశయాలు నిండి రైతాంగం సుభిక్షంగా ఉండాలని సంకల్పిస్తూ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 14 నుంచి 16 వరకు వరుణ యాగం నిర్వహించనున్నారు. దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు వరుణ జపాలు, ప్రత్యేక హోమాలు, ఘటాభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో శీనా నాయక్ తెలిపారు. దుర్గాఘాట్, పాత యాగశాలలో వైదిక కార్యక్రమాలు..

14న దుర్గాఘాట్‌లో విఘ్నేశ్వర పూజ, వరుణ అనువాక సహిత పారాయణాలు, పాత యాగశాలలో వరుణ, ఋష్యశృంగ, నవగ్రహ, అష్టదిక్పాలకులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 15న వరుణ అనువాకం, మండప పూజతో పాటు రుద్రహోమం, వివిధ హోమాలు చేపడతారు. కృష్ణాజలాలతో ఘటాభిషేకం..

16న ఉదయం దుర్గాఘాట్ నుంచి పవిత్ర కృష్ణానది జలాలను సేకరించి శ్రీ







మల్లేశ్వరస్వామివారికి ఘటాభిషేకం నిర్వహిస్తారు. మహాన్యాస పారాయణం, శత అనువాహక, కారక పారాయణాలు, మండప దేవతా హోమాలు నిర్వహించిన అనంతరం ఉదయం 10.30 గంటలకు మహా పూర్ణాహుతితో మూడు రోజుల వరుణ యాగం ముగుస్తుంది. అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణ...

ఆషాఢ మాస ఉత్సవాల్లో భాగంగా దేవస్థానం అన్నదాన విభాగం అధికారులు, సిబ్బంది శ్రీ కనకదుర్గమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఆషాఢ సారె సమర్పించారు. చీర, సారె, గాజులు, పసుపు, కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ రాధాకృష్ణ (గాంధీ), ఈవో శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి అలంకారంలో భక్తురాలు..

పాల ఫ్యాక్టరీ ప్రాంతానికి చెందిన దేవి అనే భక్తురాలు కనకదుర్గమ్మవారి అలంకారాన్ని ధరించి ఇంద్రకీలాద్రికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అలంకారంలో కనిపించిన ఆమెను తోటి భక్తులు ఆసక్తిగా తిలకించారు.

# మచిలీపట్నంలో ఆక్సిజన్ సిలిండర్ల పేలుడు.. - ఇద్దరికి తీవ్ర గాయాలు



**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** మచిలీపట్నం ఈడేపల్లిలోని బెల్ కంపెనీ వెనుక ప్రాంతంలో ఆక్సిజన్ సిలిండర్ లీకేజీ ఘటన తీవ్ర కలకలం రేపింది. మచిలీపట్నంలో ఆక్సిజన్ సిలిండర్ల లీకేజీ పేలుడుకు దారితీసింది. బెల్ కంపెనీ వెనుక రోడ్డులో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా సిలిండర్లు భారీ శబ్దంతో పేలిపోయి సమీపంలోని ఇళ్లు, వాహనాలు, అక్కడున్న వ్యక్తుల వైపు దూసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు, సిబ్బంది హుటాహుటిన ఆంధ్ర హాస్పటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు తీవ్రతకు ఓ ఇంటి గోడలు బద్దలవ్వగా, సమీపంలో ఉన్న కారు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. జనావాసాల మధ్య ఆక్సిజన్ సిలిండర్లను నిల్వ ఉంచడంతో పాటు అద్దెకు ఇవ్వడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య ఇలాంటి సిలిండర్ల నిర్వహణ వల్ల ఎప్పుడైనా భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సిలిండర్లను వెంటనే అక్కడి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న జిల్లా ఫైర్ ఆఫీసర్ యేసురత్నం ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలు, సిలిండర్ల నిర్వహణలో నిబంధనలు పాటించారా లేదా అనే అంశాలపై విచారణ చేపడతామని తెలిపారు. ఘటనకు బాధ్యులైన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సమస్య చెప్పగానే.. పరిష్కారానికి చర్యలు





**ఆగష్టు 12, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. మంగళవారం 15వ డివిజన్‌లోని రామలింగేశ్వరనగర్ రుద్రభూమి మెయిన్‌గేటు ప్రాంతంలో ఆయన పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ ప్రాంతంలో డ్రైనేజీ సౌకర్యం కల్పించేందుకు ట్రంక్‌లైన్ ఏర్పాటు కోసం సిమెంట్ రోడ్డును తవ్వడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన గద్దె రామమోహన్ మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆరు నెలల వ్యవధి పూర్తికాకముందే తాత్కాలికంగా రోడ్డును నిర్మించాలని సూచించారు. బుధవారం నుంచే తాత్కాలిక రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ట్రంక్‌లైన్ పూర్తయిన అనంతరం ఈ ప్రాంతంలోని ఇళ్లకు డ్రైనేజీ కనెక్షన్లు అందించి శాశ్వతంగా రోడ్డు నిర్మిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అప్పటివరకు ప్రజలు సహకరించాలని కోరారు. సమస్యను సోమవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, మరుసటి రోజే స్వయంగా వచ్చి పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఉందని స్థానికురాలు గాదిరెడ్డి అమ్ములు తెలిపారు.

## టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా



క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేశారు. ఈ సంస్థ చైర్మన్ పదవిని తాను మరోసారి కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఆగస్టు 18వ తేదీన ఆ సంస్థ సర్వసభ్య సమావేశం జరగనుంది. అందుకు కొద్ది రోజుల ముందు చంద్రశేఖరన్ రాజీనామా చేయడం ప్రాముఖ్యత సంతరించుకుంది. టాటా గ్రూప్‌లో తాను 40 ఏళ్ల పాటు వృత్తి జీవితాన్ని పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక సంస్థకు సేవలందించడం ద్వారా సంతృప్తికరమైన అవకాశం లభించిందన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత దశాబ్ద కాలంగా టాటా సన్స్‌కు నాయకత్వం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇది అపారమైన బాధ్యత అని అభివర్ణించారు. వారసత్వంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా టాటా బోర్డుకు ఆయన విజ్ఞప్తి చేశారు. 2027, ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఆయన పదవి కాలం ఉంది. కానీ కొన్ని నెలల మందే చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో టాటా సంస్థ షేర్లు దాదాపు 5 శాతం మేర పడిపోయాయి. గతంలో చంద్రశేఖరన్ టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్‌గా పని చేశారు. 2017లో టాటా సన్స్ చైర్మన్‌గా చంద్రశేఖరన్ నియమితులయ్యారు. నాటి నుంచి ఆయన అదే పదవిలో కొనసాగుతున్నారు. అయితే ఈ సంస్థ చైర్మన్‌గా చంద్రశేఖరన్‌ను మళ్లీ నియమించడంపై టాటా సన్స్, టాటా ట్రస్ట్ మధ్య వివాదం నెలకొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన రాజీనామా చేశారని తెలుస్తోంది. టాటా గ్రూప్ సంస్థలో స్టీల్, మోటర్స్, టీసీఎస్, ఇండియన్ హోటల్స్ ఉన్నాయి. ఎన్ చంద్రశేఖరన్ ఇప్పటి వరకు వీటికి చైర్మన్‌గా వ్యవహరించారు.

## గ్రూప్-1 మూల్యాంకనం అక్రమాలపై సిట్ ఏం తేల్చిందంటే



క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ హయంలో చోటుచేసుకున్న గ్రూప్-1 మూల్యాంకనం అక్రమాలపై న్యాయస్థానానికి సిట్ తుది నివేదికను సమర్పించింది. గ్రూప్-1 మూల్యాంకనంలో నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు సిట్ నిర్ధారించింది. ఒకే జవాబు పత్రాలను మూడుసార్లు మూల్యాంకనం చేశారని వెల్లడించింది. డిజిటల్, హైలాండ్, విజయవాల్లో మూడు దశల్లో మూల్యాంకనం జరిగిందని పేర్కొంది. ఎంపికైన 165 మందిలో 160 మంది పత్రాల్లో మార్కులకు సంబంధించి మార్పులు చోటు చేసుకున్నట్లు తెలిపింది. అలాగే, ఎంపిక కాని 161 మందిలో 153 మంది పత్రాల్లోనూ, రిట్ పిటిషనర్లలో 405 మంది జవాబు పత్రాల్లో మార్పులు జరిగినట్లు నివేదికలో పేర్కొంది. చీఫ్ ఎగ్జామినర్లు మార్కులను సవరించినట్లు ఫోరెన్సిక్ నివేదికలో బయటపడినట్లు సిట్ తెలిపింది. 61 స్లిప్పుల్లో వైట్ కరెక్షన్ ఫ్లూయిడ్ గుర్తించామని, హైలాండ్ రిసార్ట్‌లో 84 రోజుల పాటు జవాబు పత్రాలు ఉన్నట్లు నివేదికలో వెల్లడించింది. 452 మంది నిపుణుల ప్యానల్‌ను పక్కనపెట్టి 66 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లతో మూల్యాంకనం చేసినట్లు పేర్కొంది. మూడో మూల్యాంకనం కోసం కొత్త ఐావీ= బార్‌కోడ్ షీట్లను ముద్రించారని, మూడుసార్లు మూల్యాంకనం~ఇరాజ రూల్‌కు విరుద్ధమని సిట్ తేల్చింది. దాదాపు 173 మంది సాక్షుల వాంగ్మూలాలతో, 7 జఖీరా ల్యాబొరేటరీల ఫోరెన్సిక్ డేటా ఆధారంగా సిట్ నివేదికను కోర్టుకు అందజేసింది.

## నిద్రిస్తున్న వ్యక్తి దారుణ హత్య

- గుర్తు తెలియని దుండగుల ఘాతుకం..
- ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు




క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ఓబులేశునిపల్లె ఎస్సీ కాలనీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంటి వద్ద నిద్రిస్తున్న కొమ్ము ఇమ్మానుయేల్ (35)ను గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై గోపాల్, సీఐ భాస్కర్, డీఎస్పీ ఉమా మహేశ్వరరావు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలు తెలియాల్సి ఉంది.

## జింబాబ్వేలో పడవ ప్రమాదం.. -15 మంది మృతి



క్రైం కౌంటర్, ఇంటర్నెట్ డెస్క్ జింబాబ్వేలోని కరీబా సరస్సులో పడవ ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న పడవ ఒక్కసారిగా బోల్తా పడటంతో 15 మంది మృతి చెందారు. ప్రమాద సమయంలో పడవలో 114 మంది ప్రయాణికులతో పాటు ఐదుగురు సిబ్బంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. పడవ బోల్తా పడటంతో పలువురు నీటిలో గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి గాలింపు చర్యలు ప్రారంభించాయి. కరీబా సరస్సులో గల్లంతైన వారి కోసం రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. పడవలో ప్రయాణికుల సంఖ్య, భద్రతా ప్రమాణాలు, ప్రమాద సమయంలో చోటుచేసుకున్న పరిస్థితులపై వివరాలు సేకరిస్తున్నారు. గల్లంతైన వారి సంఖ్యపై స్పష్టత రావాల్సి ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనతో బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## బంజారాల సంస్కృతికి ప్రతీక 'తీజ్'

- తొమ్మిది రోజుల పాటు పూజలు
- పెళ్లికాని యువతులకు ప్రత్యేకం





క్రైం కౌంటర్, కరీంనగర్ గిరిజన తండా ల్లో సంస్కృతి, ఆచారాలకు అత్యంత ప్రాధాన్యమిస్తారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించే పండుగల్లో తీజ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. తీజ్‌ను కేవలం తండాల్లో పెళ్లి కాని గిరిజన యువతులు మాత్రమే నిర్వహిస్తుంటారు. తమ ఆచార, వ్యవహారాలకు అనుగుణంగా ఆషా ఢం, శ్రావణమాసంలో తీజ్ పండుగను నిర్వహిస్తారు. ఆధునిక కాలంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికి గిరి జనులు తమ సంస్కృతీసంప్రదాయాలను కాపాడుకుం టూ వస్తున్నారు.

### యువతుల ప్రత్యేక పూజలు

తండాలోని పెద్ద మనిషి సూచనల మేరకు పండుగ జరుపుకొనే రోజును యువతులందరు కలిసి నిర్ణ యించుకుంటారు. యువతులు వారి సోదరులతో కలిసి అడవికి వెళ్లి పుట్టమన్ను సేకరిస్తారు. అల్లిన బుట్టలో పుట్ట మన్ను పోసి గోధుమ గింజలను వేస్తారు. ఇలా చేసిన బుట్టలను తండా పెద్ద మనిషి ఇంటి ఎదుట ఏర్పాటుచేసిన మంచెపై పెడుతారు. గోధుమ గింజలు ఉన్న వెదురు బుట్టలపైన మొలకలు వచ్చే వరకు తొమ్మిది రోజుల పాటు నీళ్లు పోస్తారు. తమ జీవితంలోకి మంచి భాగస్వామి రావాలని, తండాకు మంచి జరగాలని, అందరూ బాగుండాలనే ఉద్దేశంతో తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటారు. గిరిజనుల ఆరాధ్యదైవం అయిన సేవాలాల్, మేరమ్మకు పూజలు చేస్తారు. ఉత్సవాల్లో పాల్గొనే యువతులు తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్ష చేస్తారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం బుట్టలకు నీరు పోస్తారు. తొమ్మిదో రోజు గిరిజన ప్రత్యేక దుస్తులు, ఆభరణాలు ధరించి తండా పెద్ద ఇంటి వద్దకు చేరుకుంటారు. ఊరేగిం పుగా వెళ్లి చెరువులు, వాగుల్లో గోదుమ మొలకలను నిమజ్జనం చేస్తారు. దీంతో పండగ ముగుస్తుంది.

### ఎక్కడ ఉన్నా సొంతగూటికి..

తొమ్మిది రోజులపాటు జరుపుకొనే తీజ్ వేడుకల్లో పాల్గొనడం కోసం గిరిజనులు ఎక్కడ ఉన్నా తమ తండాలకు చేరుకుంటారు. గిరిజన సంప్రదాయం, ఆచారాలు, సంస్కృతులను కాపాడుకోవడం కోసం ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తున్న వారు, దూర ప్రాంతాల్లో స్థిరపడినవారు కూడా ప్రతి సంవత్సరం తీజ్ వేడుకలకు హాజరవుతారు.

### పాటలు, నృత్యాలతో సందడి..

తీజ్ సందర్భంగా తండాల్లోని వీధులు ప్రత్యేక ఆకర్ష ణగా మారుతున్నాయి. యువతులు సంప్రదాయ గీతాలు ఆలపిస్తూ, డప్పుల మోతల మధ్య నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడుపుతున్నారు.

## టార్చ్‌లైట్లతో బెదిరించబోతే జనంపైకి దూసుకొచ్చిన ఏనుగు- వీడియో వైరల్



క్రైం కౌంటర్, ఇంటర్నెట్ డెస్క్ నీటితో నిండిన వరి పొలంలో ఓ ఏనుగు చేసిన హంగామాకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. బురదమయమైన పొలంలోకి దూసుకొచ్చిన గజరాజును జనం టార్చ్‌లైట్లతో భయపెట్టి వెనక్కి పంపాలని చూశారు. అయితే, ఆ లైట్లు చూసి ఆగ్రహానికి గురైన ఏనుగు ఒక్కసారిగా గ్రామస్థుల మీదకు ఆవేశంగా దూసుకొచ్చింది. ఏనుగు ఆకస్మిక దాడితో దిగ్భ్రాంతి చెందిన ప్రజలు.. ప్రాణాలు దక్కించుకోవడానికి చెల్లాచెదురుగా పరుగులు తీశారు. ఈ ఉత్కంఠభరిత దృశ్యాలు వీడియోలో నమోదు కాగా, వన్యప్రాణుల వద్ద అప్రమత్తంగా ఉండకపోతే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో ఈ ఘటన స్పష్టం చేసింది. ఘటనపై ఉత్తరాఖండ్ అధికారి డాక్టర్ పి.ఎం. ధకాటే మాట్లాడుతూ.. 'ఏనుగులు వేగంగా పరుగెత్తలేవని.. వాటిని భయపెట్టడం లేదా ఒక మూలకు నెట్టడం వల్ల అవి ఆవేశంతో దాడికి దిగుతాయి. వన్యప్రాణులు పొలాల్లోకి లేదా జనావాసాల్లోకి వచ్చినప్పుడు వాటికి వీలైనంత దూరంగా ఉండాలి. అవి సురక్షితంగా వెళ్ళిపోవడానికి తగిన మార్గాన్ని వదిలిపెట్టాలి. ఏనుగులను రెచ్చగొట్టడం ప్రాణాలకే ప్రమాదం' అని అన్నారు.

## ఏపీ ఆర్థిక ప్రగతికి 9.9 శాతం వృద్ధి

### ఎల్‌నినో ప్రభావంలోనూ వృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



ఆగష్టు 12, (క్రైమ్ కౌంటర్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా నిలకడైన వృద్ధిని నమోదు చేస్తోందని జూలై 2026 నెలవారీ ఆర్థిక నివేదిక స్పష్టం చేసింది. గత రెండేళ్లుగా జాతీయ వృద్ధిరేటు కంటే రాష్ట్ర వృద్ధిరేటు మెరుగ్గా నమోదవుతున్నట్లు నివేదిక వెల్లడించింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వాస్తవ వృద్ధిరేటు 2023-24లో 6.5 శాతం ఉండగా.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 9.9 శాతానికి పెరిగింది.వ్యవసాయం, పారిశ్రామిక, సేవల రంగాల్లో గణనీయమైన వృద్ధి నమోదవుతున్నట్లు నివేదిక పేర్కొంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం, పారిశ్రామిక రంగం 10.6 శాతం, సేవల రంగం 9.9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. దీంతో రాష్ట్ర మొత్తం ఆర్థిక వృద్ధి 10.7 శాతానికి చేరింది.జూలై నెల ఆర్థిక నివేదికను ప్రణాళికా విభాగం అధికారులు మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు.వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడుతున్న నేపథ్యంలో ఆర్థిక ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు సూచించారు. అందుబాటులో ఉన్న గణాంకాలను సమగ్రంగా విశ్లేషించి, లోపాలను గుర్తించి సరిదిద్దే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖ వనరులను సమర్థంగా వినియోగిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్, ప్రణాళికా విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీఆర్ అలపర్తి, సీఎంవో అధికారులు రాజమౌళి, ప్రద్యుమ్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దేశపూర్వకంగానే చంద్రబాబుపై రాళ్లదాడి..

- సుప్రీంకోర్టులో విచారణ
- నందిగామలో నాడు భద్రతా సిబ్బందికీ తీవ్ర గాయాలు
- నిందితులను కస్టడీకి ఇవ్వండి
- సీనియర్ న్యాయవాది లూథ్రా అభ్యర్థన.. సుప్రీం నిరాకరణ
- దర్యాప్తునకు సహకరించాలని నిందితులకు ఆదేశం

**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు 2022లో నందిగామలో ఆయన కాన్వాయ్‌పై జరిగిన రాళ్ల దాడి సాధారణమైనది కాదని, ఆయన్ను లక్ష్యంగా చేసుకుని ఉద్దేశపూర్వకంగా పన్నిన కుట్ర అని సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనలో పర్యవేక్షణ బాధ్యతల్లో ఉన్న భద్రతా సిబ్బందికి సైతం తీవ్ర గాయాలయ్యాయని.. కేసులో లోతైన దర్యాప్తు జరిపితేనే అసలు నిజాలు, వెనుక ఉన్న శక్తులు వెలుగులోకి వస్తాయని తెలిపారు. బాధితులకు న్యాయం జరగాలన్నా, దర్యాప్తు పారదర్శకంగా సాగాలన్నా నిందితులను కస్టడీలోకి తీసుకోవడం అత్యంత ఆవశ్యకమన్నారు. నందిగామలో చంద్రబాబు కాన్వాయ్‌పై జరిగిన రాళ్ల దాడికి సంబంధించి అక్కడి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో తమను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని కోరుతూ నిందితులైన కన్నెగంటి సజ్జనరావు, మరొకరు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున లూథ్రా వాదనలు వినిపించారు.

నిందితులపై ఉన్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని.. చంద్రబాబు కాన్వాయ్‌పై




వారు ఉద్దేశపూర్వకంగానే రాళ్లు రువ్వారని.. ఈ కుట్రలో మరిన్ని నిజాలు వెలుగులోకి రావలసిన అవసరం ఉందని.. ఈ నేపథ్యంలో వారిని కస్టడీకి ఇవ్వాలని కోరారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు. కేసులో ఇప్పటివరకు ఐదుగురు దర్యాప్తు అధికారులను మార్చినా కేసు ముందుకు సాగలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి, చంద్రబాబే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ఉద్దేశపూర్వకంగానే కొందరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.

నిందితులు దర్యాప్తునకు పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ధర్మాసనం స్పందిస్తూ.. నిందితులను విచారణ నిమిత్తం కస్టడీకి తీసుకోవలసిన అవసరం లేదని స్పష్టంచేసిది. అయితే దర్యాప్తునకు వారు సహకరించాలని ఆదేశించింది. బెయిల్‌కు సంబంధించిన నిబంధనలు, షరతులను విధించే బాధ్యతను కింది కోర్టుకే అప్పగిస్తూ పిటిషన్‌పై విచారణను ముగించింది.

# కదిరిలో ఉద్రిక్తత

## - రౌడీషీటర్ కుటుంబం ఆత్మహత్యాయత్నం!



**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** కదిరిలో శివ అనే రౌడీషీటర్ ఇంటి వద్ద హైడ్రామా నెలకొంది. రౌడీషీటర్‌ను అరెస్ట్ చేసేందుకు వెళ్లిన పోలీసులకు తీవ్ర నిరసన ఎదురైంది. శివపై అనంతపురం ఎస్సీ, ఎస్టీ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలోనే శివను అదుపులోకి తీసుకునేందుకు కదిరి పోలీసులు ఇంటికి చేరుకున్నారు. అయితే, పోలీసుల రాకను గమనించిన రౌడీ షీటర్ కుటుంబ సభ్యులు ఒక్కసారిగా వారిపై తిరగబడటంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దాదాపు రెండు గంటల పాటు శివ ఇంటి వద్ద తీవ్ర హైడ్రామా నడిచింది. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు రౌడీషీటర్ శివతో పాటు అతని భార్య, తల్లి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు.

**విధులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు: సీఐ హెచ్చరిక**

క్రిమిసంహారక మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ముగ్గురినీ పోలీసులు వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించే నిమిత్తం అక్కడ నుంచి అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో రౌడీషీటర్ శివ తండ్రి చంద్రశేఖర్ పోలీసులను తీవ్ర పరుష పదజాలంతో దూషించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 'పోలీసుల విధులకు తీవ్ర ఆటంకం కలిగించడమే కాకుండా ఉద్రిక్తతలకు కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం' అని అన్నారు.

# ఇది నీకు.. ఇది నాకు

- అక్రమ నిర్మాణాల వెనుక భారీ స్థాయి ముడుపులు..
- వసూళ్లే లక్ష్యంగా అధికారులు ముందుకు..
- చర్యలు తీసుకోకుండా చదివింపులా..?



**క్రైం కౌంటర్, నిఘా విభాగం** అధికారుల ధనదానికి జిల్లా కేంద్రమైన భీమవరం సమస్యల వలయంగా మారుతుంది. వారి జోబులు నింపుకోవడానికి ప్లానింగ్ లేని పట్టణంగా జిల్లా కేంద్రాన్ని మార్చేస్తున్నారు. భీమవరంలో టౌన్ ప్లానింగ్ అధికారుల ఉదాసీనతతో అక్రమ భవనాలు వెలుస్తున్నాయి. ప్లాన్‌కు సంబంధం లేకుండా నిర్మాణాలకు లంచాలతో రక్షణ రేఖలు గీస్తున్నారు. భీమవరంలో అక్రమ నిర్మాణాలపై ఆంధ్రప్రభ వరుస కథనాలతో ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలు, టౌన్ ప్లానింగ్ నియమాలు పూర్తిగా తుంగలో తొక్కుతూ రూ.కోట్లను గడిస్తున్నారు. భవన నిర్మాణాలకు సంబంధించి ఎన్ని నియమాలు, సెట్‌బ్యాక్‌లు, ప్లాన్ అప్రూవల్‌లు ఉన్నా.. ఇక్కడ అవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. అక్రమాలన్నిటిని సక్రమమే అంటూ మసిపూసి మారేడు కాయ చేస్తున్నారు.

**అక్రమాలు కోకొల్లలు**



భీమవరంలో ఏ ప్రధాన మార్గంలో చూసుకున్న అక్రమ భవన నిర్మాణాలే దర్శనమిస్తుంటాయి. ఈ అక్రమ భవన నిర్మాణాల వెనుక నడిపించేది అంతా వాటిని నియంత్రించాల్సిన అధికారులనేది బహిరంగ రహస్యం. వారి ధనార్జన కోసమే ఈ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. కనీస నిబంధనలు కూడా పట్టించుకోకపోయినా పర్వాలేదు మా జేబులు నింపితే చాలు అన్న రీతిలో ఇక్కడ అధికారుల తీరు తీవ్ర విమర్శల పాలవుతుంది. ఇక్కడి అధికారులను నియంత్రించాల్సిన పై అధికారులు కూడా వీరికి కొమ్ము కాయడం ఎక్కడా చూసి ఉండరు. తమను ఏ అధికారి నియంత్రించలేరని తమకు అన్ని రకాల అండదండలు కొందరి నుంచి ఉన్నాయని వారి బహిరంగ చెబుతున్నారంటే ఎంత బరితెగింపు తెగబడ్డారనేది తెలుస్తుంది. టౌన్ ప్లానింగ్ అధికారులకు సమర్పించే కాగితాల్లోని నిర్మాణానికి వాస్తవ నిర్మాణాలకు ఏమాత్రం సంబంధం లేకుండా పనులు కొనసాగుతున్నాయి. రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ భవనాలు నిర్మించినా కన్నెత్తి చూడని పరిస్థితి. రోడ్లు ఆక్రమించి, రిజర్వ్‌డ్ స్థలాలు, ఓపెన్ స్పేస్‌లు ఆక్రమణకు గురికావడం, సెట్‌బ్యాక్‌లు పాటించకపోవడం కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. అధికారులు మాత్రం చోద్యం చూస్తూ మౌనం వహిస్తున్నారు. ప్లాన్ అప్రూవల్‌లు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విషయంలో లొసుగులు కోకొల్లలుగా ఉన్నాయి.

**నోటీసులే.. చర్యలు ఉండవు**

భీమవరంలో అక్రమ నిర్మాణాల పై ఏమైనా ఫిర్యాదులు వస్తే తప్పనిసరి పరిస్థితుల్లో సంబంధిత భవన యజమానులకు ఇక్కడ అధికారులు నోటీసులు మాత్రం జారీ చేస్తారు. వారి నుంచి వివరణ కూడా కోరుతారు అంతేకానీ వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు ఏమాత్రం కనిపించవు. అక్రమ నిర్మాణాలపై తక్షణ సమగ్ర సర్వే చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న అటువంటి చర్యలు ఇక్కడ కనిపించవు. ఫిర్యాదులు వస్తే నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టడం ఇక్కడ అలవాటు. నిర్మాణ దశలోనే నిబంధనలు గాలికొదిలేసి అడ్డగోలుగా భవనాలు నిర్మించే వారికి పూర్తి సహాయం అందించేస్తున్నారు.

# నడిరోడ్డుపై కత్తితో యువకుడి హల్‌చల్..

## - వైరల్‌గా మారిన వీడియో..



**క్రైం కౌంటర్, ఇంటర్నెట్ డెస్క్** ఓ యువకుడు అర్ధనగ్నంగా.. చేతిలో కత్తితో నడిరోడ్డుపై హల్‌చల్ చేశాడు. రోడ్డుపై వెళుతున్న పలువురు పాదచారులపై కత్తితో దాడి చేశాడు. ఈ సంఘటన చైనాలో సోమవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. హాంగ్ కాంగ్, పోక్ ఫు లామ్‌లోని బగ్యువో విల్లాలో 22 ఏళ్ల ఓ యువకుడు సోమవారం ఉదయం అర్ధనగ్నంగా రోడ్డుపైకి వచ్చాడు. అతడి చేతిలో ఓ పొడవాటి కత్తి ఉంది. ఆ యువకుడు రోడ్డుపై వెళుతున్న పాదచారులను వెంబడించాడు. పలువురిపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. సెక్యూరిటీ గార్డ్స్, కొంతమంది జనం అతి కష్టం మీద అతడిని పట్టుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. యువకుడిని అరెస్ట్ చేసి, అక్కడినుంచి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మానసిక పరిస్థితి సరిగా లేని కారణంగానే అతడు ఈ దారుణానికి పాల్పడి ఉంటాడని స్థానిక మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఇక, ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు.. యువకుడిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సేంద్రియ సాగుతో భూసారం పెంపొందించాలి

## ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలపై దృష్టి: కలెక్టర్ లక్ష్మీశ



**ఆగష్టు 12, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సేంద్రియ వ్యవసాయంతో భూసారాన్ని పెంపొందించుకోవడంతో పాటు సాగు వ్యయాన్ని తగ్గించుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ రైతులకు సూచించారు. వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో సేంద్రియ వ్యవసాయ క్షేత్రం, బయో రిసోర్స్ సెంటర్,



పీఏసీఎస్‌లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఉద్యాన పంటల్లో అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగంతో భూసారాన్ని పెంచడంతో పాటు చీడపీడలను నియంత్రించవచ్చని తెలిపారు. అనంతరం పీఏసీఎస్‌లో ఎరువుల సరఫరాను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట విస్తీర్ణం ఆధారంగా కేటాయించిన కోటా మేరకు ఎరువులు అందుబాటులో ఉంటాయని, రైతులు ఆందోళన సహాయం అందించేస్తున్నారు. చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువులు పొందే సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ఈసారి కూడా అసెంబ్లీకి వైసీపీ డుమ్మా..




**క్రైం కౌంటర్, అమరావతి** అసెంబ్లీ సమావేశాలకు ఈసారి కూడా హాజరుకాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది. అయితే శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరు కావాలని నిర్ణయించింది. వైసీపీ శాసనసభాపక్ష సమావేశంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా తూమాటి మాధవరావును ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీలో వైసీపీకి తగిన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై ఆ పార్టీ మొదటి నుంచి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరోసారి స్పందించారు. అసెంబ్లీలో ప్రస్తుతం రెండు పక్షాలే ఉన్నాయని, మూడో పక్షం లేదని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

# నరసరావుపేటలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ..

**– ప్రారంభించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల**
**– 300 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ**







**క్రైం కౌంటర్, నరసరావుపేట** దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో బుధవారం 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహించారు. పల్నాడు బస్‌స్టాండ్ సమీపంలోని విజయ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆర్డీఓ కార్యాలయం మీదుగా గాంధీ పార్కు వరకు కొనసాగింది. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ర్యాలీని ప్రారంభించారు. వాగ్దేవి కళాశాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని 300 అడుగుల జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఆగస్టు 15న దేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.యువత స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కష్టపడి పనిచేయడం, నైతిక విలువలను పాటించడం, ఐక్యతను పెంపొందించడం, సామాజిక సేవలో భాగస్వాములు కావడం వంటి అంశాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతిలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి యువకుడు తన విద్య, నైపుణ్యాలు, సేవా మనోభావంతో దేశ నిర్మాణంలో భాగస్వామి కావాలని ఎమ్మెల్యే కోరారు. జాతీయ జెండాను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, దేశ సార్వభౌమత్వం, సమగ్రతను కాపాడేందుకు అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అద్దయ్య, ఆర్డీవో బాలకృష్ణ, మున్సిపాలిటీ కమిషనర్ రమ్య కీర్తన, వాగ్దేవి కళాశాల డైరెక్టర్ రాయల్ శ్రీనివాసరావు, ఏపీ బులియన్ మర్చంట్ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ టూరిజం ఎండీ రవి సుభాష్‌కు మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం

**– ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక పర్యాటక ప్రణాళికలు**
**– ఎకో, వెల్‌నెస్ టూరిజానికి ప్రాధాన్యం..**
**– పీపీపీ విధానంలో పెట్టుబడులకు ప్రోత్సాహం**
**– ఆమోదం పొందిన ప్రాజెక్టులను వేగంగా పట్టాలెక్కించాలని సూచన**



**క్రైం కౌంటర్, అమరావతి** రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీకి గుర్తింపు తీసుకురావాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) మేనేజింగ్ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి పట్టన్ శెట్టి రవి సుభాష్ బుధవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక రంగాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఇరువురూ సుదీర్ఘంగా చర్చించారు. నూతన ఎండీకి మంత్రి శుభాకాంక్షలు తెలిపి, పర్యాటక రంగాన్ని ముందంజలో నిలిపేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రకృతి సమతుల్యతకు విఘాతం కలగకుండా ఎకో టూరిజంతో పాటు ఆరోగ్యం, ఆహ్లాదాన్ని అందించే వెల్‌నెస్ టూరిజం ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. పీపీపీ విధానంలో పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పించాలని, ఇప్పటికే కుదిరిన ఒప్పందాలు త్వరగా కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నూతన పర్యాటక పాలసీ, అనుబంధ విధానాలపై సమగ్రంగా చర్చించారు. పర్యాటక రంగ నిపుణులు, పెట్టుబడిదారుల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు, స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ పరిధిలో ఇప్పటివరకు ఆమోదం పొందిన పర్యాటక ప్రాజెక్టుల పురోగతిపైనా సమీక్షించారు. రాష్ట్ర పర్యాటక వైభవాన్ని చాటిచెప్పేలా ప్రాంతీయ పర్యాటక ఉత్సవాలు నిర్వహించడంతో పాటు దేశ, విదేశాల్లో ఏపీ టూరిజానికి విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి దుర్గేష్ సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, మంత్రి దుర్గేష్ దిశానిర్దేశంతో రాష్ట్ర పర్యాటక రంగాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తానని ఏపీటీడీసీ ఎండీ పట్టన్ శెట్టి రవి సుభాష్ తెలిపారు.

# ప్రతి గడపకు కూటమి ప్రభుత్వ సంక్షేమం

## పెనమలూరును మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే బోడె ప్రసాద్

**ఆగష్టు 12, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు 'ఇంటింటికి కూటమి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తితో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గడపను సందర్శించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే పెనమలూరు నియోజకవర్గంలో 41,500కు పైగా గృహాలను సందర్శించినట్లు పేర్కొన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోనే కాకుండా కృష్ణా జిల్లాలోనూ 'ఇంటింటికి కూటమి ప్రభుత్వం' కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గం ముందంజలో ఉండటం సంతోషంగా ఉందన్నారు.ఇది పార్టీ నాయకులు, క్లస్టర్ కన్వీనర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషికి నిదర్శనమన్నారు. ప్రతి గడపను తట్టి ప్రజల సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను వివరించి, సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.

# ఏపీలో తల్లీబిడ్డల సురక్షిత ప్రయాణానికి కొత్త శకం



**ఆగష్టు 12, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో తల్లీబిడ్డల సురక్షిత ప్రయాణానికి కొత్త అధ్యాయం ప్రారంభమైంది. నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాతో కలిసి తొలి విడతగా 300 ఆధునిక తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను ప్రారంభించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆధునిక సౌకర్యాలతో ఈ వాహనాలను రూపొందించినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 500 వాహనాలను అందుబాటులోకి తీసుకురానుండగా.. తొలి విడతలో 300 వాహనాలను ప్రారంభించామని, మరో రెండు నెలల్లో 200 వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

కొత్త తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల్లో ఆరు ఎయిర్‌బ్యాగులు, లైవ్ జీపీఎస్ ట్రాకింగ్, ఎస్ఓఎస్ బటన్, ఏసీ, వెనుక సీట్‌బెల్టులు, చైల్డ్ లాక్ స్లైడింగ్ డోర్లు, ఏబీఎస్, ఈబీడీ, ఈఎస్‌పీ, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు వంటి ఆధునిక భద్రతా సదుపాయాలు కల్పించినట్లు మంత్రి వివరించారు. గర్భిణులు, బాలింతలు సులభంగా వాహనంలోకి ఎక్కేందుకు ఫుట్‌రెస్టులు, హ్యాండ్‌రెయిల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే ఎస్ఓఎస్ బటన్ నొక్కగానే సమాచారం 102 కాల్ సెంటర్‌కు చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్యూయల్ సిమ్ 4జీ కనెక్టివిటీ, జీపీఎస్, నావిక్ డ్యూయల్ శాటిలైట్, ఆఫ్‌లైన్ డేటా స్టోరేజ్, బ్యాకప్ బ్యాటరీ, మొబైల్ ఛార్జింగ్ పోర్టులు, ఫస్ట్ ఎయిడ్ కిట్ వంటి సదుపాయాలు కూడా ఉన్నాయని చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన తల్లి, శిశువుకు డ్రాప్‌బ్యాక్ సేవ ఉచితంగా అందుతుందని మంత్రి తెలిపారు. తల్లి, బిడ్డతో పాటు ఇద్దరు అటెండెంట్లు ప్రయాణించవచ్చన్నారు. హైరిస్క్ గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న వారికి ప్రత్యేక పికప్, డ్రాప్‌బ్యాక్ సేవలు అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఏ ఫోన్ నుంచైనా టోల్‌ఫ్రీ 102కు కాల్ చేయవచ్చన్నారు.

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలకు మహిళా డ్రైవర్లను నియమించే దిశగా చర్యలు చేపడుతున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మహిళలకు ఉద్యోగావకాశాలు, ఆర్థిక స్వావలంబన కల్పించడమే లక్ష్యమన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. 108 సేవల్లో ప్రస్తుతం 733 వాహనాలు ఉండగా, 170 అడ్వాన్స్‌డ్ సిస్టమ్ వాహనాలు ఉన్నాయని తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవల పథకం కింద కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రూ.7 వేల కోట్లు ఖర్చు చేసిందని, 29 లక్షల మంది లబ్ధి పొందారని వెల్లడించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ లింగంగుంట్ల ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. 200 పడకల ఆసుపత్రిలో రోజుకు 700 నుంచి 1000 వరకు ఓపీ వస్తున్న నేపథ్యంలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ఎకరాల స్థలంలో ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కోరారు.లింగంగుంట్ల జిల్లా ఆసుపత్రికి ఆపరేషన్ థియేటర్, సీటీ స్కాన్, రేడియాలజిస్ట్ వంటి అదనపు సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంసీహెచ్ బ్లాక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్య కమిషనర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మాతృ మరణాలు లేకుండా 100 శాతం కృషి చేస్తామని తెలిపారు. హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రసవానికి ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలను నియంత్రించడంతో పాటు గర్భిణులు, రోగుల రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేస్తామని తెలిపారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్ బాబు మాట్లాడుతూ నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందఎబాధ్యతలు స్వీకరించి 40 రోజులు మాత్రమే అవుతోందని తెలిపారు. ఈ ఏడాది ఆసుపత్రి ఓపీ 28 శాతం పెరిగిందని వెల్లడించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఏలూరి శశికుమార్, నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగతరపు సుబ్బరాయ గుప్తా, జనసేన నాయకులు గాది వెంకటేశ్వర్లు, డీఎంహెచ్ఓ డాక్టర్ రత్న మన్మోహన్, డీఐఓ హనుమనాయక్, ఏవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలతో పాటు డయాలసిస్ యూనిట్, ఫిజియోథెరపీ ల్యాబ్, లేబర్ రూమ్, ఆర్వో ప్లాంట్లను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Sub Editor. Gunturu Ramesh, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2".Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.




PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 242 ప్రకాశం, గురువారం 13- 08 - 2026 పేజీలు : 4 వెల. 2











దాచేపల్లి పట్టణమునందుగల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు మరియు జిల్లా ప్రజా పరిషత్ విద్యార్థులు హెల్ప్ ఫౌండేషన్(సత్తనపల్లి) ఆధ్వర్యంలో గౌరవనీయులు పెద్దలు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా 120 మీటర్ల జాతీయ జెండాతో పాఠశాల నుండి నడికుడి జంక్షన్ వరకుభారీ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన గౌరవనీయులు పెద్దలు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఖాజావలి మాట్లాడుతూ మన జాతీయ పతాక ఘనతను చాటుతూ దేశభక్తి జాతీయ ఐక్యతా భావాలను తెలియ చెప్పే ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. మరొక అతిథి మండల మెజిస్ట్రేట్ గౌరవనీయులు పెద్దలు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ త్రివర్ణ పతాకం కేవలంఒక జెండా కాదు అది మన దేశ స్వాతంత్రానికి ఒక ప్రతీక అని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి గౌరవనీయులు పినాకపాణి మాట్లాడుతూ విద్యార్థులకు చదివే కాదు ఇలాంటి మహా ర్యాలీ కార్యక్రమాలను కూడా పాఠశాల నిర్వహిస్తూ దేశం పట్ల జాతి పట్ల ఐక్యత భావాన్ని విద్యార్థుల మదిలో నింపుతున్నామని అన్నారు. పట్టణ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశభక్తిని చాటి చెప్పే ఇలాంటి కార్యక్రమాలు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



ఈ కార్యక్రమానికి ముందుగా పాఠశాల భవనంపై జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కేటాయించిన క్రీడా దుస్తులను దాచేపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ బద్రి భారతి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అహ్మద్, బీసీ నాయకులు బాలయ్య కొప్పుల నాగేశ్వరరావు, కిషోర్, నిమ్మయ్య, పుల్లయ్య,ఎం జె పి పాఠశాల ప్రిన్సిపల్ పరమేశ్వరరావు హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు బుల్లిబాబు జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉపాధ్యాయ బృందం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.భారత మాతాకీ జై జై జవాన్ జై కిసాన్ బోలో స్వతంత్ర భారత్ కి అని అంటూ గర్వంగా నినాదాలు చేస్తూ జాతీయ జెండాను చేత పట్టి విద్యార్థులు ముందుకు సాగారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు , పద్మావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు






## పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం..!



**పెద్దవడుగూరు, ఆగస్టు 12 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఉత్తర్వుల మేరకు, పెద్దవడుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనం పెంపుదలే లక్ష్యంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దవడుగూరు సబ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్రప్ప, పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలోని గార్డెన్ నందు 100 మొక్కలను నాటారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

## మార్కాపురం కలెక్టరేట్లో జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ విజయ సునీత ప్రత్యేక సమావేశం..




**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....**22 న వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదల ట్రయల్ రన్ నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం....

పునరావాస గ్రామాల ప్రజల తరలింపు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోండి..

ముంపు గ్రామాల ప్రజల తరలింపు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకొని ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత....ప్రజల తరలింపు విషయంలో పరిస్థితులను బట్టి ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై అధికారులకు సూచలు చేసిన కలెక్టర్...


ముందుగా ఎవరికైతే పరిహారం చెల్లించారో వారితో సామరస్యంగా మాట్లాడి, ఒత్తిడి చేయకుండా బయటకు తీసుకువచ్చేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని....

ఎలాంటి సమస్యలు రాకుండా ఈ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు క్షుణ్ణంగా వివరించిన కలెక్టర్...

నష్ట పరిహారం విషయంలో అర్హత ఉన్న అందరికీ న్యాయం చేస్తామని తెలిపిన కలెక్టర్... ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు మరియు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు....

## హెచ్ఐవి లేని సమాజాన్ని రూపు దిద్దిద్దాం! కలెక్టర్ రాజబాబు

**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,**హెచ్ఐవి ఎయిడ్స్ ను సమాజంలో పూర్తిస్థాయిలో నిర్మూలించాలంటే క్షేత్రస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంలోయువత కీలక భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఉందని గ్రామ రాష్ట్ర దేశ అభివృద్ధికి యువత పాత్రల కీలకమైందని ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వర పేర్కొన్నారు . ఆగస్టు 12 అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రకాశం జిల్లా దిష వివిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాత రిమ్స్ హాస్పటల్ నుండి అవగాహన ర్యాలీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే వెంకటేశ్వరవు రావు బుధవారం ప్రారంభించారు. జాతియ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మలన కొరకు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు, ఆగస్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు 60 రోజులు పాటు క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామానికి సమాజంలో ప్రతి ఒక్కరికి నిర్మూలన కొరకు ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను నిర్దేశించడం జరిగినదని ప్రతి ఒక్కరు అవగాహన కార్యక్రమంలో భాగస్వాములు అయి హెచ్ఐవి ఎయిడ్స్ లేని సమాజం రూపుదిద్దుటకు అందరు కృషి చేయాలని ప్రకాశం జిల్లా ముఖ్య లక్షణాలు ప్రకాశం జిల్లాకు హై ప్రయారిటీ క్యాటగిరి కింద7.87% ప్రయారిటీ షేర్ కేటాయించబడింది ఈ ప్రచారంలో 501 గ్రామాలో ఐఇసి కార్యక్రమాలు నిర్వహించాలి 40 కళాజాతల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలి,66ఫ్లాష్ మబ్ లు ద్వారా అవగాహన కార్యక్రమాలు,31 గ్రామాల్లో జానపద కళారూపాల ద్వారా ప్రచారం చేయాలి,50 మార్కెట్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి,252 పాఠశాలలో864 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి,16 చోట్ల మాల్స్ లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి 69 కళాశాలలో199 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి, 42 ర్యాలీలు నిర్వహించాలి,315 వాలంటీర్లను భాగస్వామ్యం చేయాలి 82,650 రిస్క్ అసెస్మెంట్ నిర్వహించబడటానికినిర్వహించడా నికి లక్ష్యంగా పెట్టుకోన్నాం 16,530 ఇంటింటికి ఈ అవగాహన కార్యక్రమాలు చేరువయ్యే విధంగా లక్ష్యంగా పెట్టుకోవడం 7 ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడం ఈ లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు ప్రకాశం జిల్లా లెప్రసీ,టి బి ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ జి. బాలాజీ మాట్లాడుతూ హై రిస్క్ హాట్స్పాట్ ఏరియాలో సిబిఎస్ క్యాంపులు పెట్టి కొత్తగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సంక్రమించిన వారిని గుర్తించి వారి విషయాలు గోప్యం గా ఉంచి వారికి ప్రభుత్వం ద్వారా అందుతున్న ఏ. ఆర్ టి సెంటర్ కు అనుసంధానం చేసి వారికి మందులు వాడుకునే విధంగా ఏర్పాటు చేయటం వారికి వైరల్ లోడ్ తగ్గకుండా చూసుకోవటం తద్వారా వారిని ప్రాణాపాయం నుంచి కాపాడటం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో



హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. వి సాగర్ గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఎస్. డి ప్రసాద్ బాబు పాజిటివ్ పి. పి.ఎన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. ఎస్ ఓ పి సాయి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. యార్డ్ చైర్మన్ బెల్లంకొండ బద్రి భారతి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అహ్మద్, బీసీ నాయకులు బాలయ్య కొప్పుల నాగేశ్వరరావు, కిషోర్, నిమ్మయ్య, పుల్లయ్య,ఎం జె పి పాఠశాల ప్రిన్సిపల్ పరమేశ్వరరావు హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు బుల్లిబాబు జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉపాధ్యాయ బృందం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.భారత మాతాకీ జై జై జవాన్ జై కిసాన్ దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి,మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషా కు జన్మదిన శుభాకాంక్షలు..



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,జగనన్న సైనికుడు,మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషా ను వారి కార్యాలయం నందు వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ బుధవారం న మర్యాదపూర్వకంగా కలిసి, దృశ్యాలువతో ఘనంగా సన్మానించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ నేపథ్యంలో వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలను ఖండిస్తూ, కూటమి నాయకుల చేస్తున్న ఆరోపణలను త్రిప్పి కొడుతున్న గొప్ప నాయకుడు అంజద్ భాషా అని తెలిపారు..అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సామాజిక న్యాయం కావాలని ప్రజా గొంతుకై పరితపిస్తున్న వ్యక్తి అని పేర్కొన్నారు..ఎవరికి ఏ ఆపద వచ్చినా అన్నా అంటే నేను ఉన్నానని వారిని ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి అంజద్ భాషా అని పేర్కొన్నారు. అల్లా కృపతో అంజద్ భాషా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి,మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆకాంక్షించారు..రాష్ట్రము లో ఎన్నికలు ఎప్పుడు జరిగిన వైసిపి ప్రభుత్వం ఏర్పడుతుందని,జగనన్న సైన్యంలో అంజద్ భాషా తిరిగి మరల ఉపముఖ్యమంత్రితోపాటు మంచి పోర్టు పోలియో ఉన్న క్యాబినెట్ ను అధిరోహిస్తారని అయన ఆశాభావం వ్యక్తం చేశారు....

**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** హెచ్ఐవి ఎయిడ్స్ ను సమాజంలో పూర్తిస్థాయిలో నిర్మూలించాలంటే క్షేత్రస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంలోయువత కీలక భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఉందని గ్రామ రాష్ట్ర దేశ అభివృద్ధికి యువత పాత్రల కీలకమైందని ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వర పేర్కొన్నారు బుధవారం ఆగస్టు 12 అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రకాశం జిల్లా దిష వివిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాత రిమ్స్ హాస్పటల్ నుండి అవగాహన ర్యాలీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే వెంకటేశ్వరవు రావు ప్రారంభించడం జరిగినది. జాతియ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మలన కొరకు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు, ఆగస్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు 60 రోజులు పాటు క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామానికి సమాజంలో ప్రతి ఒక్కరికి నిర్మూలన కొరకు ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను నిర్దేశించడం జరిగినదని ప్రతి ఒక్కరు అవగాహన కార్యక్రమంలో భాగస్వాములు అయి హెచ్ఐవి ఎయిడ్స్ లేని సమాజం రూపుదిద్దుటకు అందరు కృషి చేయాలని ప్రకాశం జిల్లా ముఖ్య లక్షణాలు ప్రకాశం జిల్లాకు హై ప్రయారిటీ క్యాటగిరి కింద7.87% ప్రయారిటీ షేర్ కేటాయించబడింది ఈ ప్రచారంలో 501 గ్రామాలో ఐఇసి కార్యక్రమాలు నిర్వహించాలి 40 కళాజాతల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలి,66ఫ్లాష్ మబ్ లు ద్వారా అవగాహన కార్యక్రమాలు,31 గ్రామాల్లో జానపద కళారూపాల ద్వారా ప్రచారం చేయాలి,50 మార్కెట్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి,252 పాఠశాలలో864 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి,16 చోట్ల మాల్స్ లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి 69 కళాశాలలో199 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి, 42 ర్యాలీలు నిర్వహించాలి,315 వాలంటీర్లను భాగస్వామ్యం చేయాలి 82,650 రిస్క్ అసెస్మెంట్ నిర్వహించబడటానికినిర్వహించడా నికి లక్ష్యంగా పెట్టుకోన్నాం 16,530 ఇంటింటికి ఈ అవగాహన కార్యక్రమాలు చేరువయ్యే విధంగా లక్ష్యంగా పెట్టుకోవడం 7 ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడం ఈ లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు ప్రకాశం జిల్లా లెప్రసీ,టి బి మరియు ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ జి. బాలాజీ మాట్లాడుతూ హై రిస్క్ హాట్స్పాట్ ఏరియాలో సిబిఎస్ క్యాంపులు పెట్టి కొత్తగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సంక్రమించిన వారిని గుర్తించి వారి విషయాలు గోప్యం గా ఉంచి వారికి







ప్రభుత్వం ద్వారా అందుతున్న ఏ. ఆర్ టి సెంటర్ కు అనుసంధానం చేసి వారికి మందులు వాడుకునే విధంగా ఏర్పాటు చేయటం వారికి వైరల్ లోడ్ తగ్గకుండా చూసుకోవటం తద్వారా వారిని ప్రాణాపాయం నుంచి కాపాడటం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. వి సాగర్ గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఎస్. డి ప్రసాద్ బాబు పాజిటివ్ పి. పి.ఎన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. ఎస్ ఓ పి సాయి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్, కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు....

## పెద్దవడుగూరులో ఘనంగా చౌడేశ్వరీ దేవి జయంతి వేడుకలు..!





**పెద్దవడుగూరు ఆగస్టు 12 ( క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ )** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల కేంద్రంలోని మేడిమాకులపల్లి నేసే కాలనీ ఘనంగాశ్రీ చౌడేశ్వరీ దేవి జయంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు సమీపంలో బుధవారం భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాస చివరి రోజైన అమావాస్యను పురస్కరించుకుని ఆలయంలో ఉదయాన్నే అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారిని నూతన వస్త్రాలు, వివిధ రకాల నయనమనోహరంగా అలంకరించి నిర్వహించారు. రాత్రి వేళ ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద ఎత్తున దీపారాధనలు చేసి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి, అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, స్థానిక గ్రామ ప్రజలు విశేషంగా పాల్గొన్నారు

## శామీరపాలెం గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి.!



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**నియోజకవర్గంలో ఓటర్ల సార్ ప్రక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సీవ్ రీవిజన్)లో మ్యాపింగ్ కానీ ఓట్ల వెరిఫికేషన్ కార్యక్రమం పై కందుకూరు నియోజకవర్గంలో సక్రమంగా సంపూర్ణంగా సమగ్రంగా నిర్వహించాలని కందుకూరు డివిజన్ సబ్ - కలెక్టర్ కందుకూరు నియోజకవర్గం - 109 ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ హిమవంశి ని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలసి వైఎస్సార్సీపీ నాయకులు వినతి పత్రంను బుధవారం అందజేశారు. ఓట్లు వెరిఫికేషన్ కు నోటీసులు ఇవ్వడంలో నియోజకవర్గంలో జాప్యం జరుగుతుందని నోటీసులు యిచ్చి వెరిఫికేషన్ చేయడంలో బి ఎల్ ఓ లు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా స్వచ్ఛందంగా వెరిఫికేషన్ చేసే విధంగా చర్యలను తీసుకోవాలని కోరారు. ఓటు హక్కు అనేది ప్రతి భారతీయ పౌరుడి జన్మ హక్కు అని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపిన విధంగా ఒకటికి మూడుసార్లు వెరిఫికేషన్ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిందిగా మనవి చేశారు.నియోజకవర్గంలో తొలగించిన ఓట్లు దాదాపు 18 వేల పై చిలుకు ఉన్నాయని అదే సందర్భంలో నియోజకవర్గం లోని బూత్ నెంబర్ల సంఖ్య పెరిగినది. ఓటర్లు తగ్గి బూత్ సంఖ్య పెరగడం పట్ల ఎన్నికల సంఘం నుండి సరైన వివరణ కావాలని కోరారు. కందుకూరు నియోజకవర్గంలో గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీలకు సమావేశం నిర్వహించి సమాచారం ఇవ్వలేదు. ఇప్పటికైనా మరల రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించి ఏ ప్రాతిపదికన బూతులను విభజించి సరిహద్దులను నిర్ణయించారో స్పష్టత ఇవ్వవలసినదిగా డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. కందుకూరుమున్సిపాలిటీలోని ఆనందపురం, శామీరపాలెంలను రెండు బూతులుగా విడగొట్టారు. శామీరపాలెంలో అన్నివసతులు ఉన్నప్పటికీ ఆనందపురములోనే ఆ రెండు బూతులు ఎందుకు ఏర్పాటు చేశారు. శామీరపాలెం- ఆనందపురానికి రెండు కిలోమీటర్ల దూరం ఉన్నందున ఓట్ల సమయంలో పెద్దవారు, మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.స్థానిక ప్రజల కోరిక,సౌకర్యార్థం శామిరపాలెంలో పోలింగ్ బూతును ఏర్పాటు చేయాలని,ఇదివరకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ రాత పూర్వకంగా ఈ అంశంపై నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అయిన మీకు, మీతోపాటుగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని తెలిపారు ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటర్ని జాబితాలో చేర్చడం జరుగుతుందని త్వరలోనే గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేస్తామని సక్రమంగా పనిచేయని బిఎల్వోలపై తగిన విధంగా చర్యలు తీసుకొని ఆనందపురం బూతుల విషయాన్ని పరిశీలిస్తామని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులకు హామీ ఇవ్వడం జరిగినది. సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందించిన వారిలో కందుకూరు టౌన్ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్,, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు అనువోలు లక్ష్మీనరసింహం,తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్,రావులకొల్లు బ్రహ్మానందం, చింతలపూడి రవీంద్ర,చీమల వెంకట రాజా,యరమాల నాగభూషణం, గొర్ల రమేష్, బిల్లా రమణయ్య, పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, వాకా సురేంద్రబాబు, తల్లపనేని గోపి, యడ్ల మాధవరెడ్డి,షేక్ రహీం తదితరులు ఉన్నారు..

## ఎరువులు తనిఖీ ఏవో అబ్దుల్ రహీం




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**కందుకూరు పట్టణం లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం బుధవారంతనిఖీ చేశారు. సరైన దస్త్రాలు పొందుపరచక పోవడం కారణాన 1.60 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను నిలిపివేయాలని నోటీసులను జారీ చేసారు. అధిక ధరలకు ఎరువులు అమ్మినా లమరెయితర ఎరువులు పోటీ పెట్టి రైతులకు అంటగట్టినా చట్టప్రకారం చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.గతం లో యూరియా అధిక ధరలకు విక్రయాలు జరిపిన ఎరువుల డీలర్ల లైసెన్సులను సస్పెండ్ చేసామని తెలిపారు.

## దొంగతనాల కేసుల్లో నిందితులకు మూడేళ్ల జైలు.

### ఒక్కొక్కరికి రూ.500 జరిమానా.. కనగల్ పోలీసుల సమర్థ దర్యాప్తుతో శిక్ష.

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 12:** దొంగతనాలకు పాల్పడే నిందితులకు చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడిన వారికి న్యాయస్థానంలో శిక్ష పడేలా పోలీసులు నాణ్యమైన దర్యాప్తు చేపడుతున్నారని తెలిపారు.కనగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ట్రాక్టర్ బ్యాటరీల దొంగతనం, బైక్ చోరీకి సంబంధించిన రెండు వేర్వేరు కేసుల్లో నిందితులకు నల్గొండలోని ××× అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మూడేళ్ల సాధారణ జైలు శిక్షతోపాటు జరిమానా విధించింది.కనగల్ పోలీస్‌స్టేషన్ క్రైం నంబర్ 118/2024, జజ చీశీ.969/2025 కేసులో దీచీా సెక్షన్ 303(2) కింద నిందితులు సముద్రాల కృష్ణ, షేక్ టిప్పు సుల్తాన్‌లకు మూడేళ్ల సాధారణ జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఏడు రోజుల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.అదేవిధంగా క్రైం నంబర్ 115/2025, జజ చీశీ.955/2025 కేసులో దీచీా సెక్షన్ 305(ఎ) కింద నిందితుడు సముద్రాల కృష్ణకు మూడేళ్ల సాధారణ జైలు శిక్షతోపాటు రూ.500 జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే అదనంగా ఏడు రోజుల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో మరో నిందితుడు షేక్ టిప్పు సుల్తాన్‌ను న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించింది.పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలురెండు కేసుల్లో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి



నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి కనగల్ ఎస్ఐ పి. విష్ణుమూర్తి, ప్రస్తుత ఎస్ఐ కె. రాజీవ్‌రెడ్డి, ఏపీపీ ఎన్. కృష్ణయ్య, హెచ్‌సీ పి. నరేందర్, పీసీలు వై. నాగేశ్, ఎన్. మల్లికార్జున్‌లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ప్రత్యేకంగాఅభినందించారు.నేరాల దర్యాప్తులో నాణ్యతను మరింత పెంచాలని, నిందితులకు చట్ట ప్రకారం

## ఆకట్టుకున్న తిరంగా ర్యాలీ: పాల్గొన్న మంత్రి ఆనం, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి, కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి**,80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నెల్లూరు జిల్లాలో "హర్‌ఘర్ తిరంగా" క్యాంపెయిన్ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలోముమ్మరంగా కొనసాగుతోంది. బుధవారం నెల్లూరు కలెక్టరేట్ ప్రాంగణం నుంచి ప్రారంభమైన భారీ తిరంగా ర్యాలీని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జెండా ఊపి బుధవారం

ఘనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని దేశభక్తి స్ఫూర్తిని చాటారు. సుమారు 275 అడుగుల భారీ జాతీయ జెండాతో సాగిన ఈ ప్రదర్శన నగరం గుండా సందడిగా సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ర్యాలీలో పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్‌వో విజయ్‌కుమార్,



మున్సిపల్ కమిషనర్ వై.ఓ. నందన్, పలువురు అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో చంద్రశేఖర్ రెడ్డి దిన దినాభివృద్ధి చెందాలి...





**క్రైమ్ కౌంటర్ న్యూస్**ప్రముఖ వ్యాపారవేత్త, స్టాండర్డ్ ఫ్లోరా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సి.చంద్రశేఖర్ రెడ్డి కి చెందిన వ్యాపార గోడం ప్రారంభోత్సవ కార్యక్రమం హైదరాబాద్ నగరంలో మంగళవారం న అట్టహాసంగా జరిగింది.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి,మార్కాపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి హాజరయ్యారు.. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ వ్యాపార రంగంలో అడుగుపెట్టిన చంద్రశేఖర్ రెడ్డి అనతి కాలంలోనే అభివృద్ధి చెంది, ప్రముఖ వ్యాపారవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు..వ్యాపార రంగంలో కస్టమర్ల నమ్మకానికి పెద్ద పీట వేసి నాణ్యమైన వస్తువులను అందించాలని యాజమాన్యానికి సూచించారు.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎం.ఎన్.రెడ్డి,షేక్ అన్వర్ హుస్సేన్, రాఘవ రెడ్డి సత్యనారాయణ రెడ్డి రాజకీయ ప్రముఖులు,వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యాపారవేత్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## వైయస్ జగన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్



**పామూరు, ఆగష్టు 12, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలనీ,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని,హామీ మేరకు నిరుద్యోగ వృతి రూ. 3 వేలు వెంటనే ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కనిగిరి నియోజకవర్గ కేంద్రంలో ఇటీవల నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు సందర్భంగా మొదటి రోజు దీక్ష భగ్నం తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలపై నమోదు చేసిన అక్రమ కేసులు,తన అక్రమ అరెస్టుతో పాటు పలు కీలక అంశాలు జగన్ కి వివరించినట్లు ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. అక్రమ కేసులకు ఎవరూ అధైర్య పడవద్దని,నాతో పాటు మన పార్టీ లీగల్ సెల్ అండగా ఉంటుందని భరోసా కల్పించారన్నారు. ఇదే విధంగా ప్రజా సమస్యలపై పోరాడాలని దిశానిర్దేశం చేశారన్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహణ, కష్టకాలంలో కార్యకర్తలకు, నాయకులు అండగా నిలబడుతున్న తీరుకు, రిలే నిరాహార దీక్షలు, నిరసన ర్యాలీ విజయవంతం పట్ల వైఎస్ జగన్ గారు సంతృప్తి వ్యక్తం చేసి అభినందించినట్లు పత్రికా ప్రకటనలో దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

## బస్సు షెల్టర్లు ను నిర్మించరా?




**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు**, సింగరాయకొండ మండలంలోని బిట్రగుంట స్వామి ఆలయము ముఖ ద్వారం వద్ద బస్సు షెల్టర్లు నిర్మించాలని పలువురు కోరుతున్నారు. నెలలో ప్రతి అమావాస్య రోజున స్వామి దర్శనం కొరకు వేలాదిమంది భక్తులు రాకపోకలను చేస్తుంటారు. ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ భక్తులు నానా అగచాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్ షెల్టర్లను నిర్మించే విధంగా చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## కస్తూర్బా విద్యాలయానికి కంచె కరువు..!

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ తడ** తిరుపతి జిల్లా తడ మండలం తడ కండ్రిగలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థినుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ విద్యాలయంలో సుమారు 260 మంది విద్యార్థినులు ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారు. అయితే విద్యాలయం చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడ అసంపూర్తిగా ఉండటంతోపాటు ఓ వైపు పూర్తిగా ప్రహరీ లేకపోవడంతో గేట్ ఏర్పాటు చేయకపోవడం విద్యార్థినులకు భద్రత లేకుండా పోయిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ గోడ లేని ప్రాంతం నుంచి బయట వ్యక్తులు విద్యాలయం పరిసరాల్లోకి సులభంగా ప్రవేశించే అవకాశం ఉండటంతో విద్యార్థినుల్లో అభద్రతాభావం నెలకొంది. గతంలో కొంతమంది యువకులు బాలికల విద్యాలయంలోకి చొరబడి నానా హంగామా సృష్టించిన ఘటన చోటుచేసుకోవడంతో అప్పట్లో విద్యార్థినుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. ఆ ఘటనను గుర్తుచేసుకుంటున్న విద్యార్థినులు రాత్రి వేళల్లో మరింత ఆందోళనకు గురవుతున్నట్లు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థినుల భద్రతకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ప్రహరీ గోడ అసంపూర్తిగా ఉండటం వల్ల విద్యాలయ ప్రాంగణంలోకి ఆకతాయిలు ప్రవేశించే అవకాశం ఉందని, ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నిస్తున్నారు. వందలాది మంది బాలికలు నివసిస్తూ విద్యను అభ్యసిస్తున్న విద్యాలయానికి కనీస భద్రతా ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టుగానీ సమస్య పరిష్కరించే









విధంగా చర్యలు చేపట్టినట్టుగానీ ఎక్కడ కనబడడం లేదు గతంలో జరిగిన చేదు సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా అధికారులు వెంటనే స్పందించి విద్యాలయం చుట్టూ పూర్తిస్థాయి ప్రహరీ గోడ నిర్మించడంతోపాటు విద్యార్థినులకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## గిద్దలూరు పీ జీ ఆర్ ఎస్ కార్యక్రమం వాయిదా



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** ఈ నెల 14వ తేదీన గిద్దలూరులో నిర్వహించదలచిన ఒక నెల – ఒక నియోజకవర్గం– నాలుగు పర్యటనలు (నియోజకవర్గ స్థాయి+=ా) కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు, తదితర పరిస్థితుల దృష్ట్యా ఈగాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించి తేదీని తర్వాత ప్రకటిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.....

## 200 మీటర్ల త్రివర్ణ పతాకంతో ఘనంగా ర్యాలీ




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 12:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో బుధవారం 200 మీటర్ల త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఒంటెద్దు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, ఆత్మనిర్భరత, జాతీయ ఐక్యత దిశగా ముందుకు సాగుతోందన్నారు. మోదీ ఇచ్చిన 'హర్ ఘర్ తిరంగా' పిలుపు దేశ ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని మరింత పెంపొందిస్తోందని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల˜ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఎస్. డి ప్రసాద్ బాబు పాజిటివ్ పి. పి.ఎన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. ఎస్ ఓ పి సాయి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. విద్యార్థినులకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటడం అభినందనీయమని పేర్కొన్నారు. 'భారత్ మాతాకీ జై', 'వందే మాతరం', 'జైహింద్' నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని˜ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఎస్. డి ప్రసాద్ బాబు పాజిటివ్ పి. పి.ఎన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. ఎస్ ఓ పి సాయి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థవిద్యార్థినులకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధి, జాతీయ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# విద్యార్థి సమస్యల పరిష్కారంలో ముందుండాలి

### నజీమ్ పటేల్‌కు కేటీఆర్, హరీశ్‌రావు, క్రాంతికిరణ్ ఆశీస్సులు



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 12:** భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నజీమ్ పటేల్ జన్మదినం సందర్భంగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌లను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నజీమ్ పటేల్‌కు శాలువా కప్పి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాసేవతో పాటు విద్యార్థుల సమస్యల పరిష్కారంలో నజీమ్ పటేల్ ఎప్పుడూ ముందుండాలని వారు ఆకాంక్షించారు. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నజీమ్ పటేల్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్, హరీశ్‌రావు మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి, విద్యార్థుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు సాయి, పార్టీ సామాజిక మాధ్యమాల సమన్వయకర్త అల్లం పవన్‌రెడ్డి తదితరులు గోప్యం గా ఉంచి వారికి ప్రభుత్వం ద్వారా అందుతున్న ఏ. ఆర్ టి సెంటర్ కు అనుసంధానం చేసి వారికి మందులు వాడుకునే విధంగా ఏర్పాటు చేయటం వారికి వైరల్ లోడ్ తగ్గకుండా చూసుకోవటం తద్వారా వారినిమొదలగు అన్ని బ్యాంకు ఉ ద్యోగులు పాల్గొని జయప్రదం చేసినారు.... ప్రాణాపాయం నుంచి కాపాడటం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. వి సాగర్ గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఎస్. డి ప్రసాద్ బాబు పాజిటివ్ పి. పి.ఎన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. ఎస్ ఓ పి సాయి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ మొదలగు అన్ని బ్యాంకు ఉ ద్యోగులు పాల్గొని జయప్రదం చేసినారు....ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# 5 రోజుల పనిదినాలు కోరుతూ మార్కాపురం బ్యాంకు ఉద్యోగుల నిరసన







**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పని దినాలు కావాలని డిమాండ్ చేస్తూ వాటిని ప్రభుత్వం త్వరిత గతిన పరిష్కరించాలని , తద్వారా ఉద్యోగులపై పని భారం తగ్గించాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకింగ్ యూనియన్స్ ఆధ్వర్యం లో మార్కాపురం పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ దగ్గర పట్టణం లోని అన్ని బ్యాంకు ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రపంచం లో అన్ని దేశాలలో 5 రోజుల పనిదినాలు అమలులో ఉందని, భారత దేశం లో కూడా అన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులకు కూడా వారానికి 5 రోజులు మాత్రమే పని చేస్తున్నా కేవలం బ్యాంకు ఉద్యోగులు మాత్రమే అత్యధిక పని భారంతో ,ఒత్తిడి తో వారానికి 6 రోజులు పనిచేస్తున్నారు.అన్ని ప్రభుత్వ పథకాలు బ్యాంకులు ద్వారానే అమలు చేస్తున్న ఈ డిజిటల్ యుగం లో ఇంకా 5 రోజుల పనిదినాలు కల్పించక పోవడం శోచనీయం అని బ్యాంక్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనలు తెలియజేశారుఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు మార్కాపురం ాదీ× యూనియన్ నాయకులు కాశిరెడ్డి , గౌస్ భాష ,రామారావు,దిలీప్ ,గీతాంజలి, తారక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాయకులు గురవయ్య , ముంతాజ్ కరూర్ వైశ్యా బ్యాంక్ నాయకులు చైతన్య, రమణారెడ్డి హరి బాబు , ఇండియన్ బ్యాంక్ నుండి వేణు మొదలగు అన్ని బ్యాంకు ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేసినారు....

# ప్రజాధనంతో నిర్మిస్తున్న చిల్డ్రన్స్ పార్కుకు పార్టీ రంగులు వేయకూడదు..పాలపర్తి మస్తాన్ రావు(సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి)




**పామూరు, ఆగస్టు 12, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)**ప్రజాధనంతో నిర్మిస్తున్న చిల్డ్రన్స్ పార్కుకు పార్టీ రంగులు వేయకూడదని సిపిఐ పామూరు మండల కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు అన్నారు. ఈ సందర్భంగా పాలపర్తి మస్తాన్ రావు మాట్లాడుతూ ప్రజాధనం తో నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నాణ్యత లోపించిందని, చెరువు కట్టకు లోపల భాగం లో రివిట్ మెంట్ పెద్ద పెద్ద గట్టి బండరాలతో నిర్మించాలని అలా కాకుండా చిన్నచిన్న సుద్ద రాళ్లతో నిర్మిస్తున్నారని ఆరోపించారు వెంటనే సంబంధిత అధికారులు పరిశీలన చేసి తగు చర్యలు తీసు కోవాలని, పార్కు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితిగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని చిల్డ్రన్ పార్క్ ముఖద్వారా దిమ్మెలకు వేసిన కలర్లను వెంటనే మార్చాలని లేనియెడల శంకుస్థాపన రోజు సిపిఐ పార్టీ పామూరు మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.



# రాచర్ల సబ్‌స్టేషన్ ఉద్యోగ నియామకాలపై విచారణకు డిమాండ్ చేసిన దళిత నాయకుడు భరణి బాస్




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ** వరదయ్య పాలెం మండలం రాచర్ల 220/ 132/33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం లేకుండా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా కల్పించేందుకు కృషి చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకావడం సంతోషకరమని పేర్కొన్నారు. అయితే సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్ల నియామకాల విషయంలో స్థానికంగా అసంతృప్తి నెలకొన్నదని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన అర్హులైన స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా స్థానికేతరులకు, ఇతర పార్టీలకు గతంలో పనిచేసిన వారికి ఉద్యోగాలు కేటాయించారనే విమర్శలు వినిపిస్తున్నాయని తెలిపారు. ఉద్యోగ నియామకాలలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన స్థానికులకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఐసిడిఎస్ కార్యక్రమాలపై సమీక్ష! కల్పనా కుమారి



**ఒంగోలు, క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు**,జిల్లాలో సమగ్ర శిశు అభివృద్ధి సేవలుకార్యక్రమం కింద అమలు చేస్తున్న వివిధ కార్యకలాపాలు వాటి పురోగతిని సమీక్షించేందుకు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లాలోని శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారులు లతోసమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు తాగునీటి కనెక్షన్ల, విద్యుత్ కనెక్షన్ల, ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసిడిఎస్ అధికారులు, సిడిపిఓలను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న తాగునీటి కనెక్షన్లు, విద్యుత్ కనెక్షన్లు ఇతర మౌలిక సదుపాయాల అవసరాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన పరిష్కరించేలా గ్రామీణ నీటి సరఫరా శాఖ జిల్లాఅధికారితోసమన్వయం చేసుకోవాలని సూచించారు.అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలు లబ్ధిదారులకు సురక్షితమైన, పరిశుభ్రమైన పిల్లలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని కాపాడటం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. వి సాగర్ గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఎస్. డి ప్రసాద్ బాబు పాజిటివ్ పి. పి.ఎన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. ఎస్ ఓ పి సాయి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ఆమె స్పష్టం చేశారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ఇతర అవసరమైన సదుపాయాల స్థితిని క్రమంగా సమీక్షించి, లోపాలనుఎలాంటిఆలస్యం లేకుండా సరిచేయాలని

ఆదేశించారు.సమావేశంలో అర్హులైన లబ్ధిదారులకు ఇంటికి ద్వారా అందాల్సిన ప్రయోజనాలు పూర్తిగా అందేలా సంబంధిత పురోగతిని జిల్లా స్థాయిలో

ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు.తీసుకెళ్లే పోషకాహారం) పంపిణీపై సమీక్ష నిర్వహించారు. టి హెచ్ ఆర్ ను సకాలంలో, సక్రమంగా పంపిణీ చేయడంతో పాటు, లబ్ధిదారుల కవరేజ్ నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాల సామర్థ్యం పనితీరును అంచనా వేయడంపై ఐ సి డి ఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇందులో పిల్లల హాజరు, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణ, అదనపు పోషకాహారం అందజేత, ప్రీ-స్కూల్ విద్య మరియు ఇతర ఐసిడిఎస్ సేవల అమలు వంటి అంశాలను పరిశీలించాలని తెలిపారు. పనితీరు తక్కువగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి, వాటి పనితీరును మెరుగుపరిచేందుకు సరిదిద్దే చర్యలు చేపట్టేలా క్రమం గా పర్యవేక్షణ నిర్వహించాలనిఆదేశించారు.ఆధార్ నమోదు లేని పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియ జేశారు. ఆధార్ లేని పిల్లల గ్రామం/అంగన్‌వాడీ కేంద్రం వారీగా జాబితాను సిద్ధం చేసి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ఆధార్ నమోదు శిబిరాలు నిర్వహించాలని ఐసిడిఎస్ శాఖను ఆమెఆదేశించారు. తద్వారా అర్హులైన పిల్లలందరికీ ఎలాంటి ఆలస్యం లేకుండా ఆధార్ నమోదు కల్పించేలా చర్యలను తీసుకోవాలని సూచించారు.కిశోర బాలికలలో టీనేజ్ గర్భధారణల నివారణ అంశంపై సమావేశంలో చర్చించారు. టీనేజ్ గర్భధారణలనునివారించేందుకు ఐసిడిఎస్ శాఖ సిడిపిఓలు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని జాయింట్ ఆదేశించారు. అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్, ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న కిశోరులను గుర్తించడం, పాఠశాలలు మరియు వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం, సమాజ స్థాయిలో చేపట్టే చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రమాదంలో ఉన్న కేసులను నిరంతరం పర్యవేక్షించి, సకాలంలో కౌన్సెలింగ్ అవసరమైన సేవలకు రిఫర్ చేసేలా చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిడిపిఓలు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఐసిడిఎస్ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. పి పి పి పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలనితెలియజేస్తూ , పై కార్యక్రమాల పురోగతిని జిల్లా స్థాయిలో

ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని తెలిపారు. కాపాడటం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. వి సాగర్ గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఎస్. డి ప్రసాద్ బాబు పాజిటివ్ పి. పి.ఎన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. ఎస్ ఓ పి సాయి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ప్రతి అర్హత కలిగిన లబ్ధిదారుడికి ఎస్ డి ఎస్ కార్యక్రమం ద్వారా అందాల్సిన ప్రయోజనాలు పూర్తిగా అందేలా సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు.

# జ్ఞాన జ్యోతి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఉప విద్యాశాఖ అధికారి రవికుమార్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**జ్ఞానజ్యోతి బాయ్స్ స్కూల్ లో కందుకూరు అర్బన్ అండ్ రూరల్ కు సంబందించిన అంగన్వాడీ టీచర్స్ ట్రైనింగ్ బుధవారం జరిగింది . ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా ఉప విద్యాశాఖ అధికారి రవి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ0 నుండి 6 సంవత్సరాల వయసులో వున్నా పిల్లలు కు సమగ్ర అభివృద్ధి కి పునాది చేపట్టాలనిచెప్పారు ఈ కార్యక్రమం లో డి ఆర్ పిలు వెంకటేశ్వర్లు , కొండ్పానాయుడు సూపర్వైసోర్స్ . షకీలా బేగం. ప్రభావతి. లక్ష్మి దేవి అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.




PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in   ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దిన పత్రిక

సంపుటి : 02   సంచిక : 255   క్రిష్ణా గురువారం 13- 08 - 2026   పేజిలు : 4   వెల. 2











దాచేపల్లి పట్టణమునందుగల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు మరియు జిల్లా ప్రజా పరిషత్ విద్యార్థులు హెల్ప్ ఫౌండేషన్(సత్తనపల్లి) ఆధ్వర్యంలో గౌరవనీయులు పెద్దలు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా 120 మీటర్ల జాతీయ జెండాతో పాఠశాల నుండి నడికుడి జంక్షన్ వరకుభారీ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన గౌరవనీయులు పెద్దలు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఖాజావలి మాట్లాడుతూ మన జాతీయ పతాక ఘనతను చాటుతూ దేశభక్తి జాతీయ ఐక్యతా భావాలను తెలియ చెప్పే ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. మరొక అతిథి మండల మెజిస్ట్రేట్ గౌరవనీయులు పెద్దలు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ త్రివర్ణ పతాకం కేవలంఒక జెండా కాదు అది మన దేశ స్వాతంత్రానికి ఒక ప్రతీక అని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి గౌరవనీయులు పినాకపాణి మాట్లాడుతూ విద్యార్థులకు చదివే కాదు ఇలాంటి మహా ర్యాలీ కార్యక్రమాలను కూడా పాఠశాల నిర్వహిస్తూ దేశం పట్ల జాతి పట్ల ఐక్యత భావాన్ని విద్యార్థుల మదిలో నింపుతున్నామని అన్నారు. పట్టణ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశభక్తిని చాటి చెప్పే ఇలాంటి కార్యక్రమాలు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముందుగా పాఠశాల భవనంపై జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కేటాయించిన క్రీడా దుస్తులను దాచేపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ బద్రి భారతి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అహ్మద్, బీసీ నాయకులు బాలయ్య కొప్పుల నాగేశ్వరరావు, కిషోర్, నిమ్మయ్య, పుల్లయ్య,ఎం జె పి పాఠశాల ప్రిన్సిపల్ పరమేశ్వరరావు హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు బుల్లిబాబు జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉపాధ్యాయ బృందం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.భారత మాతాకీ జై జై జవాన్ జై కిసాన్ బోలో స్వతంత్ర భారత్ కి అని అంటూ గర్వంగా నినాదాలు చేస్తూ జాతీయ జెండాను చేత పట్టి విద్యార్థులు ముందుకు సాగారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు , పద్మావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు






## బిజెపి మండల అధ్యక్షులుగా రామారావు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా సరిపూడి రామారావు ను అధికారికంగా బిజెపి రాష్ట్ర అధిష్టానం పివిఎన్ మాధవ్ ప్రకటించారు. ఈ మేరకు ఆయనకు పూర్తిస్థాయి పెదకూరపాడు మండల బిజెపి అధ్యక్షులుగా నియామక పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పెద్ద బాధ్యతను అప్పగించిన పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ కి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు కి, పల్నాడు జిల్లా నాయకులు అలోకం సుధాకర్ బాబుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పెదకూరపాడు మండలంలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తామని సరిపుడి రామారావు అన్నారు. ప్రతి ఒక్క గ్రామం నుండి ఓట్లు సంపాదిస్తామని తెలిపారు. చనిపోయినంత కాలం బిజెపిలో ఉంటూ పార్టీ కొరకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల బిజెపి ఉపాధ్యక్షులు సరిపూడి సాంబశివరావు, పెదకూరపాడు మండల బిజెపి నాయకులు వడ్లమూడి శేషగిరిరావు, కాకుమాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ సాయి కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా.

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 12:** ఆత్మహత్యకు పాల్పడిన కానిస్టేబుల్ సాయి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న సాయి కుటుంబసభ్యులు, బంధువులను ఆయన పరామర్శించి భరోసా కల్పించారు. విధి నిర్వహణలో సాయిని ఇబ్బందులకు గురిచేశారన్న ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని పోలీస్ ఉన్నతాధికారులను ఎమ్మెల్యే కోరారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్కాజ్‌గిరి సీపీ, డీసీపీతో మాట్లాడి సూచించారు.సాయి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుంచి రూ.22 లక్షల పరిహారం, తక్షణ సాయంగా రూ.10 లక్షలు అందేలా చూస్తానన్నారు. కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం






## ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి
## ఏటుకూరి బ్రహ్మయ్య







**క్రైంకౌంటర్ కోటేశ్వరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని, భారతదేశ కీర్తి ప్రతిష్టలు ఔన్నత్యం నేటి యువతకు తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వం సగర్వంగా చేపట్టిన హర్ ఘర్ తిరంగా (ప్రతి ఒక్క ఇంటి పైన భారత జెండా ఎగరాలని) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య బుధవారం పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ఆదేశాలతో పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి కాకాని రమణా ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెదకూరపాడు గ్రామ తాసిల్దార్ కార్యాలయం నుండి స్థానిక నాగేంద్ర స్వామి గుడి వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ, గంగినేని చిన్న,కుంభ తాసిల్దార్ శ్రీనివాసరావు,మండలంలోని ఆయా శాఖల అధికారులు వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబులేసునిపల్లెలో దారుణ హత్య
## ఇంటి ముందు నిద్రిస్తున్న వ్యక్తిపై గొడ్డలితో దాడి



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం .**పల్నాడు జిల్లా,దుర్గి మండలం ఓబులేసునిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన కొమ్ము ఇమ్మానుయేలు (35) దారుణ హత్య జరిగింది.అర్ధరాత్రి ఇంటి బయట నిద్రిస్తున్న సమయంలోగొడ్డలితో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న గురజాల డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ, హత్యకు గల కారణాలపై పోలీసుల ఆరా పాత కక్షలు, వ్యక్తిగత వివాదాల కోణంలో దర్యాప్తుకుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు.నిందితుల కోసం వివిధ కోణాల్లో పోలీసుల దర్యాప్తు చేపట్టారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు.
## రంగనాథన్ సేవలు చిరస్మరణీయం.



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 12:** భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆచార్య రాహత్ ఖాన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో గ్రంథాలయాల స్థాపన, అభివృద్ధి కోసం రంగనాథన్ జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ధర్మవరం గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ధర్మవరం గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి వారు పొలం పిలుస్తోంది.కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం నందు మండల వ్యవసాయ అధికారి వారితో పాటు ఎఫ్.టి.సి ఏవో అరుణ కుమారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ ఏపీఏఐఎంఎస్ 2.0 ద్వారా రైతులకు అవసరమైన ఎరువుల పంపిణీ విధానం,ఎరువుల లభ్యతను పర్యవేక్షించే విధానం గురించి వివరించారు.రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో సరైన విధానాన్ని పాటించాలని,అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేయవద్దని సూచించారు.ఈ-క్రాప్ నమోదు ద్వారా రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు.ఈ-క్రాప్ నమోదుతో ప్రభుత్వ పథకాలు,పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.పంటల బీమాపై అవగాహన కల్పిస్తూ,కంది, మిరప,వరి తదితర పంటలకు ప్రతి ఒక్కరైతు15-08-2026 తేదీ లోపు పంట బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం నందు వి.ఎ.ఎ.అశోక్,ఎంపీఈవో లు సుభాని,జగదీష్,ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# టిడిపి డోర్ టు డోర్ ప్రచారంలో ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** అమరావతి మండలం కర్లపూడిలో గ్రామంలో నిర్వహించిన 2 ఏళ్ల నమ్మకం ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బుధవారం పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

అంతకు ముందు రాజముద్రతో రైతులకు మంజూరైన పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజల ముందుకు గర్వంగా వెళ్తున్నామని అన్నారు.

అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో దాదాపు 90 శాతం హామీలను అమలు చేసి చూపించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రన్న నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అన్నారు.

ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని తెలిపారు.ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గర్వంగా వివరించగలుగుతున్నామని ప్రజల ఆశీస్సులతో మరింత అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# యువతకు ఎయిడ్స్ పై అవగాహన ముఖ్యం - ఆనంద్ బెంచిమన్.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. ఇంచార్జ్. జి.ఎం.కె.గాంధీ.)**-ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ యొక్క ఆదేశానుసారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లాలో ఇంటెన్సిఫైడ్ ఐఈసి కాంపెయిన్ ను నరసరావుపేట పట్టణంలో పిఎన్‌డసి కె ఆర్ కళాశాలలో ప్రారంభించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టిబి అధికారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతో జిల్లా లో హెచ్ఐవి మరియు సుఖ వ్యాధులు అవగాహన కొరకు ఇంటెన్సిఫైడ్ ఐఈసి కాంపెయిన్ ను జాతీయ యువజన దినోత్సవం జనవరి 12 న ప్రారంభిస్తునట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ కాంపెయిన్ జనవరి 12 నుంచి అక్టోబర్ 12 వరకు జరుగుతుందని మరియు ఈ కాంపెయిన్ ను జిల్లా లోని ఐ సి టి సి, పి పి టి సి కౌన్సిలర్స్ మరియు స్వంచంద సంస్థలు ఈ రెండు నెలలపాటు ఈ కాంపెయిన్ ను నిర్వహిస్తారని అన్నారు. అంతేకాకుండా 336 గ్రామాలలో ,48 కళాశాలలో ,144 పాఠశాలలో హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమాలు మరియు డోర్ టు డోర్ కాంపెయిన్ కూడా నిర్వహించడం జరుగుతుందని కలజాతర బృందాలు 22 ప్రోగ్రామ్స్ ద్వార ప్రజలలో హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.అంతేకాకుండా ఈఐఈసి కాంపెయిన్ కొరకు జిల్లాలోని ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ మరియు సుఖవ్యాధుల అవగాహన కొరకు ఎల్ ఈడి వాహనాన్ని కూడ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు జిల్లాకు కేటాయించారని ఆ




వాహనం జిల్లా లో 15 రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ బెంజమిన్ మాట్లాడుతూ ప్రజలలో అవగాహన లేకపోవడం వలన అనేక అపోహలు భయాలు సమాజంలో ఉన్నాయని ఎయిడ్స్ మీద అవగాహనా కల్పించటం లో యువత ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో దిశ ప్రోగ్రామ్ మేనేజర్ జానీ భాష మరియు హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమన్,కెఎన్సి పి ర్ కళాశాల యాజమాన్యం,ఐ సి టి సి కౌన్సిలర్స్ ఏ ఆర్ టి సిబ్బంది,లింక్ వర్కర్ సిబ్బంది జిల్లా లోని వివిధ స్వంచంద సంస్థలు సిఎస్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# నరసరావుపేటలో తాగునీటి పైపులైన్ల మరమ్మతులు



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట.(ఇంచార్జ్. జి.ఎం.కె. గాంధీ.)**-నరసరావుపేట పట్టణ మంచినీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన ప్రధాన పైపులైన్లు సుమారు 30 సంవత్సరాలుగా వినియోగంలో ఉండటంతో తరచూ లీకేజీలు ఏర్పడుతున్నాయి. దీంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో పాత పైపులైన్లకు మరమ్మతులు, అవసరమైన చోట్ల మార్పులు చేపట్టేందుకు పురపాలక అధికారులు చర్యలు చేపట్టారు.ఈ పనుల్లో భాగంగా 600 ఎం ఎం డయా జి ఆర్ పి పైపు పై ఏర్పడిన లీకులను అరికట్టు నిమిత్తం ఆగస్టు 13వ తేదీ గురువారం ఉదయం మంచినీటి సరఫరాను నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఆగస్టు 14వ తేదీ శుక్రవారం వరకు పైపులైన్ల పనులు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు.ఈ కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని కమిషనర్ రమ్య కీర్తన కోరారు. శుక్రవారం సాయంత్రం నుండి యధా విధిగా నీటి సరఫరా జరుగుతుందని లోని వివిధ స్వంచంద సంస్థలు సిఎస్ సి సిబ్బంది పాల్గొనపట్టణ ప్రజలకు మెరుగైన,నిరంతర మంచినీటి సరఫరా అందించేందుకు ఈ పనులను చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# నకరికల్లు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ అధికారులు.



**క్రైమ్ కౌంటర్ : నకరికల్లు. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)**–శ్రీలత జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా నకరికల్లు వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆగస్టు 11,12,13 తేదీలలో మరలా ఆగస్టు 22,24,25 తేదీలలో అంగన్వాడి కార్యకర్తలకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సత్తెనపల్లి సిడిపిఓ శ్రీలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవచేతన,ఆధార్ శిల కార్యక్రమాల యొక్క ప్రాముఖ్యతపై 5 డొమైన్స్ అభివృద్ధికి ఎలా తోడ్పడతాయో తెలియజేశారు.

ప్రాజెక్టులో నాలుగు మండలాలు ఒక మున్సిపాలిటీ ఐదు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఈ జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా నవచేతన,ఆధార్ శిల, కార్యక్రమాల యొక్క ప్రాముఖ్యత, 5 డొమైన్స్ పిల్లల అభివృద్ధి కి ఎలా తోడ్పడతాయో ఆమె తెలియజేశారు. అనంతరం కె ఆర్ పి మరియు పల్నాడు జిల్లా ఈసీజీ కోఆర్డినేటర్ బి. మాణిక్యరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు దానిలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఎన్నో సంవత్సరాలు నుండి అప్డేట్ అవుతూ సాల్టు కార్యక్రమ ద్వారా ఈసీజీ యాక్టివిషన్ని అంగన్వాడి కేంద్రాలలో బలోపేతం చేయడానికి 120 రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణ యొక్క ప్రాముఖ్యతని నవచేతన,ఆధార్ శిల,పిపి 1,పిపి2 గర్భస్థ దశ నుండి మూడు సంవత్సరాల బిడ్డల వయస్సు వరకు డెవలప్మెంట్ ఎలా జరగాలి అనేది నేర్చుకొని ప్రతి ఒక్క అంగన్వాడి కార్యకర్తలు వారి యొక్క జ్ఞానాన్ని పెంపొందించుకొని అంగన్వాడి కేంద్ర పరిధిలో పిల్లల అభివృద్ధికి తోడ్పాలన్నారు. అనంతరం సూపర్వైజర్ రమిజూన్,డి (ఆర్ పి) మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణా కార్యక్రమం భాగంగా మొదటి సంవత్సరం ఆరు రోజులు,రెండవ సంవత్సరము మూడు రోజులు శిక్షణ ద్వారా అంగనవాడి కేంద్రాల పరిధిలోని పిల్లల భాష అభివృద్ధి, పిల్లల యొక్క ఎదుగుదలను పెంపొందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్పిలు అంగన్వాడి సూపర్వైజర్ ఆనందకుమారి, సూర్యారావు, ప్రసాదు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్‌లో ఎన్‌హెచ్--161(బి) విస్తరణ పనులు వేగవంతం చేయాలి..

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ రిమైండర్ లేఖ

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 12::** నారాయణఖేడ్ పట్టణ పరిధిలో అసంపూర్తిగా ఉన్న ఎన్‌హెచ్--161(బి) జాతీయ రహదారి విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి మరోసారి రిమైండర్ లేఖ రాశారు. నిజాంపేట్--నారాయణఖేడ్--బీదర్ రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నప్పటికీ, నారాయణఖేడ్ పట్టణ పరిధిలోని 4.50 కి.మీ నుంచి 8.00 కి.మీ వరకు ఉన్న సుమారు 3.50 కి.మీ రహదారి భాగం ప్రస్తుత ప్రాజెక్టులో చేర్చకపోవడంతో పట్టణంలో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని ఎంపీ తెలిపారు. రహదారి ఇరుకుగా ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ మిగిలిన రహదారి భాగాన్ని ప్రస్తుత ప్రాజెక్టులో చేర్చి, రహదారి విస్తరణతో పాటు సెంట్రల్ లైటింగ్, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పనులు పూర్తయితే నారాయణఖేడ్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు తెలంగాణ--కర్ణాటక మధ్య రవాణా మరింత సులభతరం అవుతుందని తెలిపారు. గతంలో ఇచ్చిన వినతిపై సానుకూలంగా



స్పందించి అధికారులను పరిశీలనకు ఆదేశించినందుకు కేంద్ర మంత్రికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరిశీలనను త్వరగా పూర్తి చేసి, పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని నితిన్ గడ్కరీని ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ కోరారు.

# కామ్రేడ్ సీతక్కకు విప్లవ జోహార్లు




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 12:** గోదావరి లోయ ప్రతిఘటన పోరాట యోధురాలు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ ధర్మన్న జీవిత సహచరి కామ్రేడ్ సరోజినీ అలియాస్ సీతక్క (86) వృద్ధాప్యంతో మృతి చెందారు. ఆమె మృతికి సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు విప్లవ జోహార్లు అర్పించారు. సమసమాజ స్థాపన, నూతన ప్రజాస్వామిక విప్లవం, సోషలిస్టు రాజ్య స్థాపన లక్ష్యాల కోసం జీవితాంతం అవిశ్రాంతంగా పోరాడిన సీతక్క ప్రజల మనిషిగా నిలిచారని వారు కొనియాడారు.

ఆగస్టు 12న ఖమ్మంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సీవై పుల్లయ్య అధ్యక్షతన సీతక్క సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఆమె భౌతికకాయంపై పుష్పాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసన్న, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి ప్రభుత్వాలే కారణమని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ఈ రెండు పార్టీల నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయిలను ఎప్పుడు, ఎలా చెల్లిస్తుందో స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని, సంస్థ వ్యవహారాల్లో కేంద్రం మరింత చురుకుగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన 51 శాతం వాటా పేరుతో సింగరేణి నిధులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. బంగారు గనిలాంటి సింగరేణిని చీకట్లోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు. టి. సుధాకర్ మాట్లాడుతూ. 1970 ప్రాంతంలో ముగ్గురు పిల్లలను ఇంటి వద్ద వదిలి, తన సహచరుడు ధర్మన్నతో కలిసి తూర్పు, పశ్చిమ గోదావరి అడవి ప్రాంతాల్లో ఆదివాసీ ప్రజల కోసం సీతక్క ఆయుధం పట్టి పోరాడారని తెలిపారు.

పశ్చిమగోదావరి జిల్లాలోని జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, కన్నాపురం, పోలవరం ప్రాంతాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట, వేలేరుపాడు, కుక్కునూరు, బూర్గంపాడు, ములకలపల్లి, దమ్మపేట, సత్తుపల్లి మండలాల్లో పోడు భూములను సాగులోకి తెచ్చి పేదలకు పంచడంలో ఆమె కీలకంగా పనిచేశారని పేర్కొన్నారు. తన కోసం సెంటు భూమి కూడా తీసుకోని నిస్వార్థ జీవితం గడిపారని అన్నారు.

పార్టీ ఆధ్వర్యంలో అనేక కొత్త గ్రామాల నిర్మాణానికి సీతక్క నాయకత్వం వహించారని తెలిపారు. తన భర్తతో పాటు కుమార్తెను కూడా పార్టీలో నాయకురాలిగా తీర్చిదిద్దారని, ఆదివాసీ కొండరెడ్డి యువకుడికి కుమార్తెను ఇచ్చి వివాహం చేసిన ఆదర్శ నాయకురాలని కొనియాడారు.

కామ్రేడ్ ధర్మన్న అడుగుజాడల్లో నడుస్తూ, శత్రువుకు భయపడకుండా ధైర్యంగా ఆయుధం పట్టి దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. 2001లో కామ్రేడ్ గంగసాని వీరయ్య అలియాస్ ధర్మన్న ఎల్ఎండీ పేట, పోలవరం ప్రాంతాల్లో భూస్వామ్య దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడుతూ పోలీసు కాల్పుల్లో అమరుడయ్యారని గుర్తుచేశారు.

పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల్లో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్‌తో, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో కామ్రేడ్ గడ్డం వెంకటరామయ్య అలియాస్ బాటన్నతో కలిసి అడవి ప్రాంతాల్లో భార్యాభర్తలిద్దరూ పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన తమ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకుని, ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని బాధితులు ఆరోపించారు. భూమిని కాపాడి, అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని రెవెన్యూ, పోలీసు అధికారులను కోరారు. బాధితుల కథనం ప్రకారం.. పూర్వీకుల కాలం నుంచి తమ కుటుంబ ఆధీనంలో ఉన్న భూమికి సంబంధించిన హక్కులు, పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు భూమిలోకి ప్రవేశించి హద్దులను మార్చేందుకు ప్రయత్నించడంతో పాటు మట్టిని తవ్వి తరలిస్తున్నారని ఆరోపించారు. దీంతో భూమి స్వరూపం మారిపోతుండటంతో పాటు భవిష్యత్తులో తమ హక్కులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

భూమి ఆక్రమణపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, రెవెన్యూ రికార్డులు, సర్వే హద్దులు, సంబంధిత పత్రాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని బాధితులు కోరారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే వెంటనే వాటిని నిలిపివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. “పూర్వీకుల ఆస్తిని అక్రమ ఆక్రమణదారుల నుంచి కాపాడి, భూమిలో జరుగుతున్న మట్టి తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలి. అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి తమకు న్యాయం చేయాలి” అని బాధితులు కోరారు. రహస్యంగా పనిచేశారని నాయకులు తెలిపారు. రహస్య జీవితంలోనూ ప్రజల కోసం నిలబడి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.

సంతాప సభలో మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగయ్య, నాయకురాలు కే. రమ, కే. కల్పన, న్యూడెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు, రాష్ట్ర నాయకురాలు ఝాన్సీ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు చంద్ర అరుణ, జి. రామయ్య, గుర్రం అచ్చయ్య, ఆవుల అశోక్, సీహెచ్ శిరోమణి, ఎస్కే లాల్ మియా, కమ్మకోమటి నాగేశ్వరరావు, ఆర్. శివలింగం, బందెల వెంకయ్య, తిమ్మిడి హన్మంతరావు, టీ. ఝాన్సీ, పీవైఎల్ నాయకులు ఎన్వీ రాకేష్, న్యూడెమోక్రసీ నాయకులు బండారి ఐలయ్య, గౌని ఐలయ్య, రాఘవ, గొర్రెపాటి రమేష్, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వీకుల భూమిపై అక్రమ ఆక్రమణలు





**చీరాల, ఆగస్టు 12 (క్రైమ్ కౌంటర్):** పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన తమ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకుని, ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని బాధితులు ఆరోపించారు. భూమిని కాపాడి, అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని రెవెన్యూ, పోలీసు అధికారులను కోరారు. బాధితుల కథనం ప్రకారం.. పూర్వీకుల కాలం నుంచి తమ కుటుంబ ఆధీనంలో ఉన్న భూమికి సంబంధించిన హక్కులు, పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు భూమిలోకి ప్రవేశించి హద్దులను మార్చేందుకు ప్రయత్నించడంతో పాటు మట్టిని తవ్వి తరలిస్తున్నారని ఆరోపించారు. దీంతో భూమి స్వరూపం మారిపోతుండటంతో పాటు భవిష్యత్తులో తమ హక్కులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

భూమి ఆక్రమణపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, రెవెన్యూ రికార్డులు, సర్వే హద్దులు, సంబంధిత పత్రాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని బాధితులు కోరారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే వెంటనే వాటిని నిలిపివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. “పూర్వీకుల ఆస్తిని అక్రమ ఆక్రమణదారుల నుంచి కాపాడి, భూమిలో జరుగుతున్న మట్టి తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలి. అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి తమకు న్యాయం చేయాలి” అని బాధితులు కోరారు.

# ఐలయ్య కుటుంబానికి అండగా మత్స్యగిరి అసోసియేషన్.



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 12:** రామన్నపేట మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన రేవణల ఐలయ్య ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబానికి నీర్నెముల చెందిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఓనర్స్ అసోసియేషన్ అండగా నిలిచింది. కుటుంబ సభ్యులకు రూ. 22,500 ఆర్థిక సాయాన్ని అందజేసింది. ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహకారం అందిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కొత్త పరశురాములు, ఉపాధ్యక్షుడు పాక రాజు, ప్రధాన కార్యదర్శి కడారి వెంకన్న, ట్రెజరర్ సాగర్ల వెంకన్న, సభ్యులు నాగటి గణేష్, కడారి నాగరాజు, కొత్త ఉపేందర్, ఇర్రి సురేష్, ఆవుల లక్ష్మీనారాయణ, పాక మని తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన హోంగార్డుకు ఘన సన్మానం.

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 12:** నల్గొండ జిల్లా పోలీస్ శాఖ హోంగార్డ్స్ విభాగంలో 19 ఏళ్లపాటు అంకితభావం, క్రమశిక్షణతో సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డు పోలుదాసు మహాలక్ష్మిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. దేవరకొండ సబ్‌జైలులో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన మహాలక్ష్మికి ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 19 ఏళ్లపాటు పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తించిన మహాలక్ష్మి సేవలు అభినందనీయమన్నారు. హోంగార్డుగా పోలీస్ శాఖకు అందించిన సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. పదవీ విరమణ






## గొప్పతనానికి నిదర్శనం ఆ హీరో..

ప్రముఖ హాస్యనటుడు బాబూ మోహన్, చిరంజీవితో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని, సినీ ప్రయాణంలో ఎదురైన పరిస్థితులను గతంలో ఓ ఇంటర్వ్యూలో వివరించారు. చిరంజీవిని తన సొంత అన్నలా భావిస్తానని, ఆయన కష్టపడి పైకి వచ్చిన విధానం తనకెంతో స్ఫూర్తినిచ్చిందని బాబూ మోహన్ పేర్కొన్నారు. చిరంజీవికి సంబంధించిన పాట వస్తే కుర్చీలో కూర్చోలేనంత పిచ్చి డ్యాన్స్ చేస్తానని బాబూ మోహన్ తెలిపారు. "గోవా గోరింక" పాటలో చిరంజీవి డ్యాన్స్, ఆయన జుట్టు ఆడే విధానం తననెంతో ఆకట్టుకుంటాయని అన్నారు. సుమలత, భానుప్రియ, విజయశాంతి, రాధ వంటి అగ్ర కథానాయికలతో కలిసి చిరంజీవి చేసిన పాటలు, డ్యాన్సులు అసాధారణమని అన్నారు. చిరంజీవి డ్యాన్సులతోనే సినిమా హిట్ అవుతుందా, యాక్షన్, ఫైట్స్‌తో హిట్ అవుతుందా అని ప్రశ్నార్థకంగా పేర్కొంటూ, ఫైట్స్ చేస్తే హల్క్ లా ఉంటారని, ఆయన స్టైల్, బాడీ లాంగ్వేజ్‌ను ఎవరూ బీట్ చేయలేరని బాబూ మోహన్ వ్యాఖ్యానించారు. టైమింగ్, ఫైట్స్, సాంగ్స్ వచ్చినప్పుడు ఆయన మారిపోయే విధానం అద్భుతమని తెలిపారు.చిరంజీవితో తన తొలి పరిచయం గురించి బాబూ మోహన్ మాట్లాడుతూ, చిరంజీవి హీరో కాకముందు, ఆయన రెండవ చిత్రం కోతల రాయుడు షూటింగ్ సమయంలో సారథి స్టూడియోస్‌లో కలిశానని తెలిపారు. అప్పుడు చిరంజీవిని చూసి, బాగున్నాడు, గ్యారెంటీగా హీరో ఉండాల్సిన లక్షణాలున్నాయి, పెద్ద హీరో అవుతాడు అని తాను మనసులో అనుకున్నానని వెల్లడించారు. కోతల రాయుడు సినిమా చూసిన తర్వాత, అందులోని "నెలవంక లపోనింక" పాటలో పిల్లలతో కలిసి చిరంజీవి నటించిన తీరు తన కళ్ళల్లో నీళ్ళు తెప్పించిందని, అది కేవలం సినిమాగా కాకుండా, అంతగా తనను ఇంప్రెస్ చేసిందని బాబూ మోహన్ గుర్తుచేసుకున్నారు. ఆ సినిమాను చూసిన తర్వాత చిరంజీవి పెద్ద హీరో అవుతాడని తాను గట్టిగా నమ్మానని అన్నారు.తన సినీ ప్రవేశం తర్వాత, అంకుశం అనంతరం తన మొదటి చిత్రంగా చిరంజీవి సరసన స్టువర్ట్ పురం పోలీస్ స్టేషన్లో నటించే అవకాశం వచ్చిందని బాబూ మోహన్ తెలిపారు. అప్పటికే చిరంజీవి అగ్ర హీరోగా ఉన్నారని, ఆయనతో కలిసి నటించడం తన అదృష్టంగా భావించానని పేర్కొన్నారు. కెమెరా ముందు చిరంజీవితో కలిసి కూర్చొని నటించడం ఒక అద్భుతమైన అనుభూతి అని పంచుకున్నారు. తన ప్రస్తుత ఎనర్జీకి కారణం భగవంతుడిచ్చిన వరమని, మధ్యలో కొద్దిగా వెన్నునొప్పి వల్ల ఇబ్బంది పడ్డానని, డాక్టర్ల సలహా మేరకు బరువు తగ్గించి, ఆరు నెలల్లో సాధారణ స్థితికి వచ్చానని బాబూ మోహన్ వెల్లడించారు. తన ఆరోగ్య రహస్యం రాగిజావ అని సరదాగా చెప్పారు.



## పనస గింజలను పారేస్తున్నారా..

ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన పండ్లలో పనస పండు ఒకటి. దీని ప్రత్యేకమైన రుచి, సువాసన , తీపి గుజ్జు వల్లే చాలా మంది దీనిని ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే పనస పండు తిన్న తర్వాత చాలా మంది చేసే పొరపాటు ఏమిటంటే, దాని లోపల ఉండే గింజలను పనికిరానివిగా భావించి చెత్తబుట్టలో పారేస్తుంటారు. కానీ పనస తొనల్లో ఎంతటి పోషకాలు ఉంటాయో, వాటి గింజల్లో కూడా అంతే సమానమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఇటీవలి కాలంలో ఈ గింజలను ఒక "సహజ సూపర్‌ఫుడ్"గా పరిగణిస్తున్నారు. శరీరానికి అవసరమైన శక్తిని అందించడంతో పాటు అనేక దీర్ఘకాలిక సమస్యల నుండి రక్షణ కల్పించే పనస గింజల వల్ల కలిగే ఆ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.ఆరోగ్య ప్రయోజనాలు... పనస గింజలలో ఉండే విభిన్న పోషకాలు శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ గింజలను క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇక్కడ చూద్దాం.

జీర్ణ ఆరోగ్యం విషయానికి వస్తే, పనస గింజలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వీటిలో ఉండే సమృద్ధియైన పీచుపదార్థం ప్రేగుల పనితీరును వేగవంతం చేసి మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇవి పేగులలో మేలు చేసే మంచి బ్యాక్టీరియా వృద్ధికి దోహదపడతాయి, దీనివల్ల కడుపు ఆరోగ్యం మెరుగుపడి జీర్ణ సంబంధిత సమస్యలు దూరమవుతాయి.

గుండె ఆరోగ్యం , రక్తపోటు నియంత్రణ. పనస గింజల్లో ఉండే పొటాషియం రక్తపోటు (బీపీ) స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. అలాగే ఇందులోని ఫైబర్ శరీరంలో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. దీనివల్ల గుండె జబ్బుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది.

బరువు నియంత్రణ , రోగనిరోధక శక్తి. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి పనస గింజలు ఒక మంచి ఆహారం. వీటిలోని ప్రోటీన్, ఫైబర్ కంటెంట్ వల్ల ఇది తిన్న తర్వాత ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంటుంది. ఫలితంగా అతిగా తినడం తగ్గి బరువు సులభంగా అదుపులోకి వస్తుంది. అలాగే ఇందులో ఉండే ఇనుము, జింక్ వంటి ఖనిజాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచి, వర్షాకాలంలో వచ్చే కాలానుగుణ ఇన్ఫెక్షన్లు , వ్యాధుల నుండి మనల్ని కాపాడతాయి.



ఈ గింజల్లో ఉండే ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు వంటి యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి కణాల నష్టాన్ని నివారిస్తాయి. ఇది చర్మంపై వృద్ధాప్య లక్షణాలు త్వరగా రాకుండా ఆలస్యం చేస్తుంది.

ఈ పనస గింజలను నేరుగా నీటిలో వేసి ఉడికించి తినడం గానీ, లేదా పెనంపై దోరగా వేయించుకుని గానీ స్నాక్స్‌లా తినవచ్చు. వేయించిన పనస గింజలు తింటుంటే ఓక్ గింజలు లేదా చెస్ట్‌నట్‌ల వంటి మంచి రుచిని ఇస్తాయి. ఇవే కాకుండా వీటిని రోజువారీ వండుకునే కూరల్లో, సూప్‌లలో కూడా ముక్కలుగా కట్ చేసి వాడుకోవచ్చు. కొందరు ఈ గింజలను బాగా ఎండబెట్టి పొడిగా పట్టుకుని కూడా నిల్వ చేసుకుంటారు. కాబట్టి ఇకపై పనస పండు తిన్నప్పుడు గింజలను పారేయకుండా, డైట్‌లో చేర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## బెల్లం -ఖర్జూరం.. బరువు తగ్గడానికి ఏది బెస్ట్..?

ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగిన చాలామంది చక్కెరకు దూరంగా ఉ ంటున్నారు. తీపి కోరికలను తీర్చుకోవడానికి మన భారతీయ వంటగదిలో దొరికే సాంప్రదాయ ప్రత్యామ్నాయాలైన ఖర్జూరాలు, బెల్లం వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే తెల్ల చక్కెర కంటే ఇవి పోషకాల పరంగా ఎంతో మేలైనప్పటికీ.. వీటిలో కూడా క్యాలరీలు, సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారిలో ఈ రెండింటిలో ఏది బెస్ట్? అనే సందేహం ఎప్పుడూ ఉంటుంది. న్యూట్రిషన్ జర్నల్, ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ పరిశోధనల ప్రకారం.. బరువు తగ్గే ప్రయాణంలో ఈ రెండింటి ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడు వివరంగా చూద్దాం.

పోషకాల వివరాలు

ఖర్జూరం: ఇది ఫైబర్, అవశ్యక ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఒక సంపూర్ణ పండు. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదింపజేసి, రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా చూస్తుంది.


బెల్లం: ఇది చెరకు రసం లేదా తాటి రసం నుండి తయారయ్యే సహజ తీపి పదార్థం. ప్రాసెసింగ్ సమయంలో ఇది తనలోని ఫైబర్‌ను కోల్పోతుంది. అయినప్పటికీ తెల్ల చక్కెరలో లేని ఐరన్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు బెల్లంలో పుష్కలంగా ఉంటాయి.

ఆకలిని నియంత్రించడంలో

కడుపు నిండిన అనుభూతిని కలిగించడంలో ఖర్జూరాలదే పైచేయి. ఖర్జూరంలోని కరిగే పీచు పదార్థం కడుపులోకి వెళ్ళాక ఉబ్బి, ఎక్కువ సమయం ఆకలి వేయకుండా చూస్తుంది. దీనివల్ల క్యాలరీల వినియోగం తగ్గుతుంది. మరోవైపు బెల్లంలో ఫైబర్ లేకపోవడం వల్ల అది త్వరగా రక్తంలో కలిసిపోతుంది. ఫలితంగా తిన్న కొద్దిసేపటికే మళ్లీ తీపి తినాలనే కోరిక కలుగుతుంది.

క్యాలరీల సాంద్రత -- నియంత్రణ

ఖర్జూరం, బెల్లం రెండింటిలోనూ క్యాలరీలు ఎక్కువే. కానీ మనం తినే పరిమాణాన్ని బట్టి తేడా ఉంటుంది. ఖర్జూరాలను నమిలి తినాల్సి రావడం వల్ల 1 లేదా 2 తినగానే తీపి కోరిక తీరిపోతుంది. కానీ, బెల్లాన్ని టీ, బ్రెడ్ లేదా స్వీట్లలో వేసుకోవడం వల్ల తెలియకుండానే ఎక్కువ మొత్తంలో తింటాం. చిన్న బెల్లం ముక్క కూడా కడుపు నింపకుండానే ఎక్కువ క్యాలరీలను శరీరానికి చేరవేస్తుంది.





బ్లడ్ షుగర్ పై ప్రభావం

ఖర్జూరంలో ఫైబర్ ఉండటం వల్ల దీని గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ నుండి మీడియంగా ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచి, హఠాత్తుగా వచ్చే ఆకలిని అడ్డుకుంటుంది. కానీ బెల్లం యొక్క గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువ. ఇది బ్లడ్ షుగర్‌ను వేగంగా పెంచి, అంతే వేగంగా తగ్గిస్తుంది. దీనివల్ల ఎక్కువ ఆహారం తినే ప్రమాదం ఉంది.

వంటల్లో వాడకం

ఖర్జూరాలను నేరుగా స్నాక్స్‌లా తినవచ్చు, స్మూతీస్ లేదా ఓట్స్ పాయసంలో ముక్కలుగా వేసుకోవచ్చు. ఇది ఎనర్జీ బార్లలో బైండర్‌గా కూడా ఉపయోగపడుతుంది. కానీ బెల్లాన్ని సాధారణంగా కరిగించి లేదా తురిమి వంటల్లో వాడటం వల్ల క్యాలరీలను ట్రాక్ చేయడం కష్టమవుతుంది.

ఏది బెస్ట్?

మీ ప్రధాన లక్ష్యం బరువు తగ్గడం అయితే.. ఖర్జూరమే అత్యుత్తమ ఎంపిక. దీనిలోని ఫైబర్ కంటెంట్, తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ బరువు తగ్గడానికి అద్భుతంగా తోడ్పడతాయి. బెల్లం ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ, బరువు తగ్గేటప్పుడు ఖర్జూరాలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వండి, బెల్లాన్ని అప్పుడప్పుడు మాత్రమే పరిమితంగా వాడండి.

సందేహాలు -- నిపుణుల సమాధానాలు

ప్రశ్న: బరువు తగ్గాలనుకునే వారు రోజుకు ఎంత బెల్లం తినవచ్చు?

సమాధానం: ప్రముఖ న్యూట్రిషనిస్ట్ రూపాలీ దత్తా ప్రకారం.. బెల్లం శరీరంలో చక్కెర లాగే ఉంటుంది. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు రోజుకు 1 టీస్పూన్ కంటే ఎక్కువ బెల్లం తీసుకోకూడదు.

ప్రశ్న 2: రోజుకు ఎన్ని ఖర్జూరాలు తినవచ్చు?

సమాధానం: ఖర్జూరాలు పోషక విలువలు కలిగి ఉన్నప్పటికీ క్యాలరీలు ఎక్కువే. అందుకే వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు రోజుకు 1 నుండి 2 ఖర్జూరాలు మాత్రమే తినాలి.

ప్రశ్న 3: వర్కవుట్‌కు ముందు లేదా తర్వాత ఖర్జూరం తినడం మంచిదా?

సమాధానం: వర్కవుట్‌కు ముందు తక్షణ, సహజ సిద్ధమైన శక్తి కోసం 1-2 ఖర్జూరాలు తినడం మంచిది. ఇది చక్కెరలాగా ఎనర్జీ క్రాష్‌ను కలిగించదు.

## రోజంతా యాక్టివ్‌గా ఉండాలంటే ఉదయం ఈ 5 తప్పులు అస్సలు చేయొద్దు!

ఉదయం ఎలా ప్రారంభమవుతుందో, రోజంతా మన శరీరం, మనసు కూడా దాదాపు అలాగే స్పందిస్తాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ఉదయపు అలవాట్లకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుంటారు. చాలామంది తెలియక చేసే కొన్ని చిన్న తప్పులు శారీరక శక్తిని తగ్గించడమే కాకుండా మానసిక ఒత్తిడిని కూడా పెంచుతాయి. కాబట్టి రోజును ఉత్సాహంగా, చురుకుగా గడపాలంటే ఉదయం చేసే కొన్ని అలవాట్లను మార్చుకోవడం అవసరం.ఒక్కసారిగా మంచం నుంచి లేచేయకండి నిద్రలేచిన వెంటనే మంచం మీద నుంచి హఠాత్తుగా లేచిపోవడం చాలా మందికి అలవాటు. కానీ ఇలా చేయడం వల్ల కండరాలపై ఒత్తిడి పడే అవకాశం ఉంటుంది. రాత్రంతా విశ్రాంతిలో ఉన్న శరీరాన్ని క్రమంగా మేల్కొలపడం మంచిది. లేవడానికి ముందు కాసేపు చేతులు, కాళ్లు కదపడం, పక్కకు తిరిగి నెమ్మదిగా లేవడం వల్ల శరీరానికి సౌకర్యంగా ఉ ంటుంది. దీంతో రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుంది. ఉదయాన్ని పరుగుల జీవితంగా మార్చొద్దు ఉదయం లేవగానే పనుల ఒత్తిడిలో పడిపోవడం చాలామందిలో కనిపించే సమస్య. ఏ పని ఎప్పుడు చేయాలో ముందే ప్లాన్ లేకపోతే చివరి నిమిషంలో హడావుడి మొదలవుతుంది. ఇది మానసిక ఒత్తిడిని పెంచుతుంది. బెల్లం శరీరంలో చక్కెర లాగే ఉంటుంది. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు రోజుకు 1 టీస్పూన్ కంటఅందుకే మరుసటి రోజు అవసరమైన వస్తువులు, దుస్తులు, ఇతర ఏర్పాట్లు ముందురోజే చేసుకోవడం మంచిది. ఇలా చేస్తే ఉదయం ప్రశాంతంగా ప్రారంభమవుతుంది.అల్పాహారాన్ని అస్సలు నిర్లక్ష్యం చేయొద్దు బిజీ షెడ్యూల్ కారణంగా చాలా మంది బ్రేక్‌ఫాస్ట్‌ను వదిలేస్తుంటారు. కానీ ఉదయం ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి అందదు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.